విలేకరులు కావలెను
సీనియర్ జర్నలిస్టుల సారధ్యంలో వస్తోన్న జాతీయ తెలుగు దినపత్రిక 'సూర్య' కి నిబద్ధత కలిగిన యువ, నవతరం కలం యోధులు కావాలి.
99492 22450
ప్రభాత సూర్య
www.suryaa.news

ప్రభాత సూర్య
PRABHATA SURYA
తెలుగు దిన పత్రిక
www.suryaa.news

హైదరాబాద్
29-1-2026
వెల: రూ.5/-
పేజీలు: 8
సంపుటి: 01
సంచిక: 148

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



# భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

- గద్దెలకు అమ్మవార్లు చేరుకునే సమయం ఆసన్నం
- భారీగా ఏర్పాట్లు చేసిన ప్రభుత్వం
- వాగులో భక్తుల పుణ్య స్నానాలు
- జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలి
- ఆదివాసలు అస్తిత్వం దెబ్బతినకుండా మార్పులు
- భక్తులకు వసతి కల్పించేలా జాతరకు భారీగా ఏర్పాట్లు
- పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క

సమక్క సారలమ్మ జాతర ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటి చెప్పాలని రాష్ట్ర గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క) అన్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతర వద్ద ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లో బుధవారం జాతరను ప్రెస్ కవరేజ్ చేస్తున్న వివిధ మీడియా సంస్థలకు చెందిన జర్నలిస్టు లకు, మీడియా ప్రతినిధులకు

2లో

# మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

- విమాన ప్రమాదంతో డిప్యూటి సిఎం అజిత్ పవార్ దుర్మరణం
- పవార్‌తో పాటు ఇద్దరు సహాయకులు, ఇద్దరు పైలెట్లు మృతి
- అజిత్ విమాన ప్రమాదంలో కుట్ర కోణం
- సుప్రీం పర్యవేక్షనలో దర్యాప్తు జరగాలి
- బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

మహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాద ఘటన చోటు చేసుకుంది. ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ అనంతరావు పవార్ బుధవారం బారామతి దగ్గర చార్టర్డ్ విమానం కూలిపోవడంతో దుర్మరణం చెందారు.






## కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

- అభ్యర్థుల ఎంపికకు సమర్థత ఆధారంగా సర్వే
- పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికతో సాగుతున్నాం
- డిసిసి సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్,జనవరి28(ఆర్ఎన్ఎ):కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

2లో



## పట్టపగ్గాలు లేని బంగారం వెండి ధరలు

- రూ.3,220 మేర పెరిగిన బంగారం
- పదివేలు పెగిని 4లక్షలకు చేరిన వెండి
- ఇన్వెస్టర్ల పెట్టుబడులతో ధరల ర్యాలీ

**ముంబై,ప్రభాత సూర్య :** బంగారం, వెండి ధరలు మరింత పెరిగాయి. పరుగు ఆపకుండా ముందుకు సాగుతున్నాయి. బంగారం ధర పది గ్రాములకు రూ.3,220 మేర పెరిగింది. వెండి కిలోకు రూ.10 వేల మేర పెరిగింది. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండికి డిమాండ్ కొనసాగుతోంది. 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం

2లో

## మున్సిపల్ ఎన్నికల్లోనూ
# సత్తా చాటుతాం

### పార్టీ పనితీరు, గెలుపు అవకాశాలు లక్ష్యంగా ఎంపిక
### పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్ ఆధ్వర్యంలో అభ్యర్థుల ఎంపిక

- మున్సిపల్ ఎన్నికలను కాంగ్రెస్ సీరియస్‌గానే తీసుకుంది
- సిఎం లేనప్పుడు మంత్రులు తనను కలవడంలో తప్పులేదు
- దీనిపై అసత్య కథనాలు రాయడం సరికాదు
- మిడియాతో డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క

**ఖమ్మం,ప్రభాత సూర్య:** మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల ఎంపిక అనేది కేవలం ఒకరిద్దరి నిర్ణయం కాకూడదని, అత్యంత పారదర్శకంగా , సమిష్టిగా సాగాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఆయా మున్సిపాలిటీల బాధ్యతలు చూస్తున్న మంత్రులు, ఎమ్మెల్యేలు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , సీనియర్ నాయకులు అందరూ కలిసి చర్చించి, ఏకాభిప్రాయంతో అభ్యర్థులను ఖరారు చేయాలని సూచించారు. ఖమ్మం జిల్లాలో మీడియాతో మాట్లాడిన భట్టి.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందరూ మున్సిపల్ ఎన్నికలను సీరియస్ గా తీసుకొని పార్టీ నేతలను సమన్వయం చేసుకుంటూ

2లో



## వికసిత్ భారత్ వైపు దేశం
# పయనిస్తోంది

- పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్ల నిర్మాణం
- జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు
- వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు
- ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యం
- వరిధాన్యం ఉత్పత్తిలో ప్రపంచంలో నంబర్ వన్
- అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజ
- గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి
- జిఎస్‌టి శ్లాబుల తగ్గింపుతో పెరిగిన కొనుగోలు శక్తి
- పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతున్న భారత్
- గ్రీన్ ఎనర్జీ రంగంలో పవర్ హౌస్‌గా భారత్
- పార్లమెంటు ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం

2లో

## మున్సిపల్ ఎన్నికల్లో
# సిఎం ప్రచారం

### 3 నుంచి ప్రచారంలోకి రేవంత్ రెడ్డి

హైదరాబాద్: తెలంగాణలో మున్సిపల్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలయ్యింది. బుధవారం నుంచి నామినేషన్ల పర్వంకూడా మొదలయ్యింది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఎన్నికల ప్రచారం కోసం ఫిబ్రవరి 3 నుంచి రాష్ట్రంలో పర్యటించనున్నారు. ప్రస్తుతం అమెరికాలో ఉన్న ఆయన.. నెలాఖరుకు స్వదేశానికి తిరిగి వస్తారు.

# దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్



2లో

### రూ.100 కోట్లతో అత్యాధునిక పరికరాలు..రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమ శిక్షణా కేంద్రం
### క్షేత్రస్థాయి వరకు అడ్వాన్సుడ్ వెదర్ స్టేషన్లు ఏర్పాటు
### రాష్ట్ర రెవెన్యూ,హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**హైదరాబాద్,ప్రభాత సూర్య :** ప్రకృతి విపత్తులను సమర్ధవంతంగా ఎదుర్కొని వీలైనంతవరకూ ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా రాష్ట్రంలో ప్రకృతి విపత్తుల నిర్వహణా సంస్థ విభాగాన్ని బలోపేతం చేసి దేశానికి ఒక రోల్ మోడల్‌గా ఉండేలా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. ఎటువంటి విపత్తులనైనా ఎదుర్కొనేలా వంద కోట్ల రూపాయిలతో

## మున్సిపల్ ఎన్నికల్లో సిఎం ప్రచారం

ఫిబ్రవరి 3న నల్గొండ జిల్లా మిర్యాల గూడ, 4న కరీంనగర్ జిల్లా జగిత్యాల, 5న రంగారెడ్డి జిల్లా చేవెళ్ల, 6న భూపాలపల్లి, 7న మెదక్, 8న నిజామాబాద్‌లో సీఎం రేవంత్ పర్యటిస్తారు. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా తొలి రోజు 890 మంది అభ్యర్థుల నుంచి 902 నామినేషన్లు దాఖలయ్యాయి. వీరిలో 382 మంది కాంగ్రెస్ అభ్యర్థులు, 258 మంది బీఆర్ఎస్ అభ్యర్థులు, 169 మంది భాజపా అభ్యర్థులు ఉన్నారు.

## కరీంనగర్ కార్పొరేషన్ లో కాంగ్రెస్ జెండా ఎగరాలి

(మొదటి పేజీ తరువాయి)

కరీంనగర్ కార్పొరేషన్ లో అభ్యర్థుల ఎంపికకు 66 సీట్లలో సర్వే జరుగుతుందని.. ఎవరికివారు అంచనా వేసుకోండని ఆశావహులకు సూచించారు. బుధవారం కరీంనగర్ డీసీసీ ఆఫీసులో మున్సిపల్ ఎన్నికల్లో పోటీకి ఆశావహులతో జరిగిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు పొన్నం ప్రభాకర్. ప్రజా పాలన ప్రభుత్వం లో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామాల వలె పట్టణాల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తో ముందుకు పోతున్నామని అన్నారు. ఇప్పటికే పట్టణాల్లో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని... రాష్ట్రంలో ఎక్కడికెళ్లినా ప్రజా పాలనపై ప్రజలు పాజిటివ్ గా ఉన్నారని.. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల్లో వివరిస్తూ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని.. ఇప్పటి వరకు ప్రభుత్వం ఆర్టీసీకి 9 వేల కోట్లు చెల్లించిందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,సన్న బియ్యం పంపిణీ,నూతన రేషన్ కార్డులు పంపిణీ, రైతులకు రైతు భరోసా, రైతు రుణమాఫీ,ఉద్యోగాల నియామకాలు , సన్న వడ్లు బోనస్, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, నియోజకవర్గనికి 3, 500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు, లాంటి ఎన్నో పథకాలు అమలు చేస్తుందని అన్నారు. పోటీ చేసే ఆశావహులు వార్డుల్లో తిరుగుతూ బలోపేతం చేయాలని..టికెట్ ఎవరికి వచ్చినా..అందరూ కలిసి సమన్వయం చేసుకుంటూ గెలవాలని అన్నారు.రాజకీయాల్లో విశేష అనుభవం ఉన్న తుమ్మల నాగేశ్వరరావు కరీంనగర్ ఇంచార్జి గా ఉన్నారని..సెలెక్ట్ ఎలెక్ట్ ద్వారా మీకు మీరే వార్డుల్లో అభ్యర్థులను ఎంపిక చేసుకోవాలని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ కైవసం చేసుకునేలా కృషి చేయాలని పొన్నం ప్రభాకర్ అన్నారు .

## పట్టపగ్గాలు లేని బంగారం వెండి ధరలు

ధర 1,65,170కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.2,950 మేర పెరిగి రూ. 1,51,400కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,65,300కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,51,550కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా జోరు చూపిస్తోంది. నిన్నటితో పోల్చుకుంటే కిలోకు పది వేల రూపాయల మేర పెరిగింది. హైదరాబాద్‌లో కిలో వెండి ధర రూ.4,00,00కు చేరుకుంది. దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ.3.8 లక్షలుగా ఉంది. ప్రస్తుతం గ్లోబల్ మార్కెట్‌లో బంగారం కంటే వెండి ధరలే హాట్ టాపిక్‌గా మారాయి. 2025 జనవరిలో కేవలం 30 డాలర్లు ఉన్న ఔన్సు వెండి ధర.. 2026 జనవరి నాటికి 115 డాలర్లు దాటేసి ఇన్వెస్టర్లను విస్మయానికి గురిచేస్తోంది. కేవలం 12 నెలల్లోనే 270 శాతానికి పైగా పెరగటం సామాన్యమైన విషయం కాదు. అయితే ఈ పెరుగుదల వెనుక ఉన్న అసలు కారణాలు ఏమిటి? ఇది నిజమైన డిమాండా లేక కేవలం తాత్కాలిక బుడగనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సెమీకండక్టర్లు, సోలార్ ప్యానెళ్లు, ఎలక్ట్రిక్ వాహనాల బ్యాటరీల తయారీలో వెండి వినియోగం పెరగడంతో ధరలు పరుగులు తీస్తున్నాయని అంటున్నారు. వెండి విడిగా మైనింగ్ అయ్యే లోహం కాదు. ఇది జింక్ వంటి ఇతర లోహాలను తవ్వి తీసేటప్పుడు బై-ప్రొడక్ట్‌గా వస్తుంది. అందుకే డిమాండ్ పెరిగినంత వేగంగా సరఫరాను పెంచడం సాధ్యం కాదు. వెండిపై కేవలం పారిశ్రామిక డిమాండ్ మాత్రమే కాదు.. ఇన్వెస్టర్ల నుంచి వచ్చే 'ఇన్వెస్ట్‌మెంట్ డిమాండ్' కూడా ధరలను ఆకాశానికి చేర్చుతోంది. నవంబర్ 2025 నాటి 'సిల్వర్ ఇన్‌స్టిట్యూట్' నివేదిక ఒక ఆసక్తికరమైన విషయాన్ని బయటపెట్టింది. పారిశ్రామిక వినియోగదారుల నుంచి వెండి డిమాండ్ 4 శాతం తగ్గిందని ప్రముఖ ఆర్థిక నిపుణులు గుర్తుచేశారు. కానీ.. మరోపక్క ఎక్స్ఛేంజ్ ట్రేడెడ్ ఫండ్స్ మార్కెట్‌లో డిమాండ్ ఏకంగా 225 శాతం పెరిగింది. అంటే ప్రస్తుతం జరుగుతున్న ర్యాలీలో మెజారిటీ వాటా పెట్టుబడిదారులదే అది పారిశ్రామిక డిమాండ్ కంటే ఎక్కువని గుర్తించాలి. అంటే పరిశ్రమల కంటే రిటైల్ ఇన్వెస్టర్ల వల్లే సిల్వర్ రేట్ల బబుల్ క్రియేట్ అయ్యింది. వాస్తవానికి ఇన్వెస్టర్లు వెండి ఈటీఎఫ్-లను కొనుగోలు చేసినప్పుడు.. వెనుక ఉన్న ఫండ్ హౌస్‌లు భౌతికంగా వెండిని కొనుగోలు చేయాల్సి ఉంటుంది. ఇది ధరలను మరింత పెంచుతోందన్నమాట.

## భక్తులతో జన సంద్రంగా మారిన జంపన్న వాగు

మంత్రి సీతక్క టీ షర్ట్ లను పంపిణీ చేశారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ, కోట్లాది మంది భక్తుల కొంగు బంగారంమైన సమక్క సారలమ్మ జాతర కు భక్తుల రాక విపరీతంగా పెరిగిపోయిందని అన్నారు. ములుగు జిల్లాలో నిర్వహించే జాతర లో ప్రస్తుత సంవత్సరం అనేక మార్పులు చేసినప్పటికీ ఎక్కడ కూడా ఆదివాసుల అస్థిత్వం, ఆత్మగౌరవం, పూజ విధానం లో మార్పు లేకుండా ఏర్పాట్లు చేశామని అన్నారు. జాతరకు పెద్ద ఎత్తున వచ్చే భక్తులకు అసౌకర్యం కలగకుండా రోడ్డు విస్తరణ, మెరుగైన పారిశుధ్య చర్యలు, విద్యుత్ దీపాలంకరణ, క్యూ లైన్ సౌకర్యాలు మెరుగయ్యాయని అన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర తీసుకొచ్చే విధానం పూజ వ్యవహారాలలో ఎటువంటి మార్పు రాలేదని అన్నారు. 4 రోజులు జరిగే సమక్క సారలమ్మ జాతరకు ప్రస్తుత సంవత్సరం 40 రోజుల సరిపడా ఏర్పాట్లు చేశామని అన్నారు. భక్తులకు అవసరమైన టాయిలెట్స్, త్రాగు నీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణకు అదనపు కార్మికులను ముందుగానే జాతర స్థలం వద్ద సిద్ధం చేశామని అన్నారు. సమక్క సారలమ్మ జాతరకు ఇప్పటి వరకు 20 లక్షల భక్తులు వచ్చారని అంచనా వేశామని అన్నారు. మక్క సారలమ్మ జాతర కవర్ చేసే అదృష్టం పాత్రికేయులకు కలిగిందని, జాతర యొక్క ఔన్నత్యం గొప్పతనాన్ని బయట ప్రపంచానికి మీడియా చాటి చెప్పాలని మంత్రి తెలిపారు.

## దేశానికే రోల్‌మోడల్‌గా డిజాస్టర్ మేనేజిమెంట్

అత్యాధునిక పరికరాలను కొనుగోలు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి బుధవారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో విపత్తుల నిర్వహణా విభాగం, ్ర÷ర్ సర్వీసెస్, ఎస్‌డిఆర్‌ఎఫ్, హైడ్రా, ఐ సిసిసి విభాగాలతో సమావేశం నిర్వహించి ఎలాంటి పరికరాలను కొనుగోలు చేయాలన్న విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. వరదలు, అగ్నిప్రమాదాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో త్వరితగతిన స్పందించడానికి ఖచ్చితమైన సమాచార వ్యవస్థ, రియల్‌టైమ్ మానిటరింగ్ సాధ్యమయ్యేలా విపత్తు ముందస్తు హెచ్చరిక వ్యవస్థలు, డ్రోన్లు, శాటిలైట్ ఆధారిత కమ్యూనికేషన్, ఆధునిక రెస్క్యూ పరికరాలు, అత్యాధునిక ్ర÷ర్ / సెర్చ్ ఆపరేషన్ల సాంకేతికతను రెవెన్యూ?విపత్తు నిర్వహణ విభాగాలకు అందుబాటులోకి తెస్తామని మంత్రి వెల్లడించారు.విపత్తు విభాగంలో పనిచేసేవారికి శిక్షణ ఇవ్వడానికి రాష్ట్ర స్థాయిలో డిజాస్టర్ మేనేజిమెంట్ ఆధ్వర్యంలో అత్యుత్తమ శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

# వికసిత్ భారత్ వైపు దేశం పయనిస్తోంది

**న్యూఢిల్లీ,ప్రభాత సూర్య** దేశం వికసిత్ భారత్ వైపు పయనిస్తోందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చెప్పారు. పేదల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత పదేళ్లలో పేదల కోసం 4కోట్ల ఇళ్లు కట్టించామని, జల్ జీవన్ మిషన్ ద్వారా గ్రామాలకు తాగునీరు అందిస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. 'పదేళ్లలో 25కోట్ల మందిని పేదరికం నుంచి బయటకు తీసుకొచ్చాం. సామాజిక న్యాయం ప్రాతిపదికన కేంద్రం పనిచేస్తోందన్నారు. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలి రోజైన బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఉభయసభల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ప్రసంగిస్తూ...వందేభారత్, అమృత్ భారత్ రైళ్ల ద్వారా సేవలు విస్తరించాం. ప్రతి పౌరుడికి జీవిత బీమా కల్పించడం ప్రభుత్వ లక్ష్యం. ఆయుష్మాన్ భారత్‌తో కోట్లమందికి వైద్యసేవలందిస్తున్నాం. వరి ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెం1 స్థానంలో నిలిచింది. అక్వా, పాల ఉత్పత్తుల్లో భారత్ ముందంజలో ఉందని రాష్ట్రపతి వెల్లడించారు.దేశంలో స్పేస్ టూరిజం అభివృద్ధికి ఎన్నో అవకాశాలున్నాయని రాష్ట్రపతి అన్నారు. భవిష్యత్‌లో అంతరిక్షంలో భారత స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేస్తామని, జమ్మూకశ్మీర్‌లో అత్యంత ఎత్తైన రైల్వే బ్రిడ్జి నిర్మించామని గుర్తు చేశారు. గత 11 ఏళ్లలో భారత ఆర్థిక వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందిందని రాష్ట్రపతి చెప్పారు. అవినీతి కట్టడితో ప్రభుత్వ ప్రజాధనాన్ని సద్వినియోగం చేస్తోంది. జిఎస్‌టి స్లాబ్‌ల తగ్గింపుతో దేశ ప్రజల కొనుగోలు శక్తి పెరిగింది. యూరోపియన్ యూనియన్‌తో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ చేసుకున్నాం. రూ.12లక్షల వార్షిక ఆదాయం వరకు ఆదాయపు పన్ను



లేకుండా చేశాం. స్మార్ట్‌ఫోన్ల ఎగుమతుల్లోనూ భారత్ దూసుకెళ్తోంది. భారత్ పవర్ టెక్నాలజీ హబ్‌గా రూపొందుతోంది. గ్రీన్ ఎనర్జీ రంగంలో భారత్‌ను పవర్ హౌస్‌గా తయారు చేస్తున్నాం. భవిష్యత్‌లో 100 గిగావాట్ల న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యం. 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి చర్యలు. వికసిత్ భారత్‌లో రైతుకు అధిక ప్రాధాన్యత ఉంటుందని రాష్ట్రపతి స్పష్టం చేశారు. గ్రామీణ ఉపాధి కల్పన కోసం జీ రామ్ జీ చట్టం తీసుకొచ్చాం. దేశాభివృద్ధిలో మహిళలకు కీలక పాత్ర కల్పించాం. ఆపరేషన్ సిందూర్.. మన సైనికుల సత్తా చాటింది. భారత్‌పై దాడిచేస్తే ఏం జరుగుతుందో ప్రపంచం చూసింది. రక్షణరంగ ఉత్పత్తుల ఎగుమతి రికార్డు స్థాయిలో పెరిగింది. ఆపరేషన్ సిందూర్ తర్వాత భారత్ డిఫెన్స్ ఉత్పత్తులకు గిరాకీ పెరిగింది. నానో చిప్‌ల తయారీపైనా భారత్ దృష్టి సారించింది. మైక్రో చిప్‌ల తయారీలో స్వయంసమృద్ధి సాధించాలి. ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలో 15లక్షల ఉద్యోగాలు సృష్టించగలిగాం. ముద్ర యోజన ద్వారా చిరువ్యాపారులకు భారీగా రుణాలు అందించాం. వంటి ఎన్నో ప్రభుత్వ కార్యక్రమాల్ని రాష్ట్రపతి తన ప్రసంగంలో వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజనతో 20లక్షల మందికి శిక్షణ ఇస్తున్నామని రాష్ట్రపతి తెలిపారు. ఎన్డీఏ పదేళ్ల పాలనలో 25 కోట్ల మందికి పేదరికం నుంచి విముక్తి కల్పించినట్లు తెలిపారు. 100 కోట్లకు పైగా గ్యాస్ కనెక్షన్లు అందించామని.. ఆయుష్మాన్ భారత్ ద్వారా కోట్ల మందికి వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. వికసిత్ భారత్‌లో రైతులకు ప్రథమ ప్రాధాన్యం ఇచ్చామన్నారు. వ్యవసాయ మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తున్నట్లు పేర్కొన్నారు. ఆత్మనిర్భర్ భారత్ సాధన కోసం కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్రపతి పేర్కొన్నారు. భవిష్యత్తును దృష్టిలోపెట్టుకొని దేశం సంస్కరణల పథంలో దూసుకెళ్తోందన్నారు. పీఎల్ఐ పథకం కింద పారిశ్రామికోత్పత్తిని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల్లో గణనీయమైన ప్రగతి సాధించామన్నారు. సముద్ర వ్యాపారాన్ని మరింత పెంచేందుకు ప్రణాళికలు రచిస్తున్నట్లు వెల్లడించారు.అంతకుముందు పార్లమెంట్‌కు చేరిన రాష్ట్రపతికి స్పీకర్ ఓం బిర్లా, ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, ప్రధాని మోడీ తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. ఆమెను సాదరంగా పార్లమెంట్ భవనంలోకి తోడ్కొనివెళ్లారు.



## మాహారాష్ట్ర రాజకీయాల్లో తీరని విషాదం

**ముంబై,ప్రభాత సూర్య :**ఈ ఘటనలో ఆయనతోపాటు విమానంలో ఉన్న మరో నలుగురు కూడా ప్రాణాలు కోల్పోయారు. ముంబై నుంచి బారామతి వెళ్తున్న ఈ ప్రైవేట్ ఎయిర్‌క్రాఫ్ట్ ఉదయం 8:45 గంటల సమయంలో క్రాష్ అయినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. అజిత్ పవార్ వయసు 66 సంవత్సరాలు. మహారాష్ట్ర డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ప్రయాణిస్తోన్న విమానం బారామతిలో ల్యాండ్ అయ్యే సమయంలో కుప్పకూలినట్టు తెలుస్తోంది. కూలిన వెంటనే విమానం నుంచి పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో విమానం రెండు ముక్కలైంది. అందులోని వారంత కాలి బూడిదయ్యారు. అజిత్ పవార్.. బారామతిలో బహిరంగ సభకు వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్టు సమాచారం. ఘటనాస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. కూలిపోయి అగ్నికి ఆహుతైన విమానంలో మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ తోపాటు, మరో ఇద్దరు సిబ్బంది ఒక పీఎస్ఓ, ఒక సహాయకుడు మరో ఇద్దరు పైలట్, కో-పైలట్ మొత్తం ఐదుగురు ఉన్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, విమానంలో ఉన్న ఏ ఒక్కరూ ఈ ప్రమాదం నుండి ప్రాణాలతో బయటపడలేదని డీజీసీఏ అధికారికంగా ప్రకటించింది. అజిత్ పవార్ నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అజిత్ పవార్ వర్గం అధ్యక్షులు. మహారాష్ట్రలో అత్యధిక కాలం ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు. 2024 డిసెంబరు 5 నుంచి దేవేంద్ర ఫడ్నవీస్ ముఖ్యమంత్రిగా ఉన్న మహాయుతి ప్రభుత్వంలో ఏక్‌నాథ్ షిండేతో కలిసి డిప్యూటీ సీఎంగా పనిచేస్తున్నారు. ప్రమాదం వార్త తెలిసిన వెంటనే ఘటనా స్థలానికి రక్షణ సిబ్బంది, పోలీసులు, ఫైర్ సర్వీస్ బృందాలు చేరుకున్నాయి. డిప్యూటీ సీఎం విమాన ప్రమాదంలో చనిపోయారన్న వార్త తెలిసి ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, మరో ఉపముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే, ఇతర నాయకులు దిగ్భ్రాంతికి గురయ్యారు. ప్రభుత్వం, ప్రతిపక్షాలు ఈ దుర్ఘటనపై తీవ్ర ఆవేదన, దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నాయి. ప్రజలు పెద్ద ఎత్తున ఘటనాస్థలానికి చేరుకున్నారు. బారామతి నియోజకవర్గం నుంచి బలమైన బేస్ ఉన్న అజిత్ పవార్.. శరద్ పవార్ అన్నయ్య కుమారుడు. రాజకీయంగా చాలా శక్తిమంతమైన వ్యక్తిగా ఎదిగారు. ఆయన మరణంతో మహారాష్ట్ర రాజకీయాల్లో భారీ లోటు ఏర్పడిందని పలువురు రాజకీయ ప్రముఖులు చెబుతున్నారు.

## రాష్ట్రంలో జంగిల్ రాజ్ రాజ్యం


తీవ్ర చర్చకు దారితీశాయి. ఈ ఘటనపై వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర స్థాయిలో స్పందించారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలిపోయాయని, ఆంధ్రప్రదేశ్ జంగిల్‌రాజ్‌గా మారిందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అసలు, మనం ఏ సమాజంలో ఉన్నామో అర్థం కావడం లేదన్నారు. బరితెగింపునకు అడ్డుకట్ట లేకుండా పోయింది. విచ్చలవిడితనం ఊహించని స్థాయికి చేరింది అంటూ జగన్ మండిపడ్డారు. చంద్రబాబు నాయుడు, ఆయనకు మద్దతు ఇస్తున్న ఎమ్మెల్యేలు ఏ స్థాయికి దిగజారారో అర్థం కావడం లేదని విమర్శించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే ఒక ప్రభుత్వ ఉద్యోగి అయిన మహిళను బెదిరించి, భయపెట్టాడని వైఎస్ జగన్ ఆరోపించారు. అలాగే ఆముదాలవలస ఎమ్మెల్యే వేధింపులు భరించలేక ఒక మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, సత్యవేడు ఎమ్మెల్యే మహిళపై అత్యాచారం చేసి అధికార బలంతో కేసును క్లోజ్ చేయించుకున్నారని జగన్ పేర్కొన్నారు. మంత్రి సంధ్యారాణి పీఏపై ఫిర్యాదు చేసిన బాధిత మహిళను అరెస్టు చేయడం దారుణమని వ్యాఖ్యానించారు. మరో మంత్రి వాసంశెట్టి సుభాష్ రికార్డింగ్ డ్యాన్సుల వ్యవహారాన్నీ ఆయన ప్రస్తావించారు. ఇక, చంద్రబాబు అధికారంలోకి వచ్చి దాదాపు రెండేళ్లు పూర్తయ్యాయని, మూడు బడ్జెట్లు పెట్టినా ప్రజలకు ఒక్క మంచిపని కూడా జరగలేదని జగన్ విమర్శించారు. తమ ప్రభుత్వ హయాంలో మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి ప్రతి హామీని అమలు చేశామని గుర్తుచేశారు. కోవిడ్ వంటి సంక్షోభంలోనూ ఏ పథకాన్నీ నిలిపివేయలేదన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చాక వైసీపీ ప్రభుత్వం అమలు చేసిన పథకాలన్నీ రద్దయ్యాయని, సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీలు అబద్ధాలని తేలిపోయాయని విమర్శించారు. గ్యాస్ సిలిండర్ల నుంచీ మద్యం వరకు ప్రతి రంగంలోనూ మోసాలు జరుగుతున్నాయని ఆరోపించారు. వైసీపీ హయాంలో ఐదేళ్లలో రూ.3.32 లక్షల కోట్ల అప్పులు మాత్రమే చేశామని, అందులో రూ.2.73 లక్షల కోట్లు నేరుగా ప్రజల ఖాతాల్లోకి వెళ్లాయని జగన్ తెలిపారు. కానీ చంద్రబాబు రెండేళ్లలోనే రూ.3 లక్షల కోట్ల అప్పులు చేశారని, ఆ డబ్బు ఎక్కడికి వెళ్లిందో చెప్పాలని ప్రశ్నించారు. దోచుకో,పంచుకో,తిను' అన్న విధానమే ప్రస్తుతం నడుస్తోందని ఆరోపించారు


# మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం

ముందుకెళ్లాలని సూచించారు.అభ్యర్థుల ఎంపికలో అందరినీ కలుపుకుని పోవడం వల్ల పార్టీలో అంతర్గత విబేధాలు రాకుండా ఉంటాయని, ఇది ఎన్నికల్లో పార్టీ విజయావకాశాలను మెరుగుపరుస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా పార్టీ మండల , పట్టణ స్థాయి నాయకులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ఈ పక్రియను విజయవంతం చేయాలని శాసనసభ్యులకు దిశానిర్దేశం చేశారు. అభ్యర్థుల ఎంపికకు సంబంధించి భట్టి విక్రమార్క కొన్ని కీలక మార్గదర్శకాలను విడుదల చేశారు. కేవలం రాజకీయ ప్రాధాన్యతలకు కాకుండా, క్షేత్రస్థాయిలో గెలిచే సామర్థ్యం ఉన్న అభ్యర్థులకే టికెట్లు కేటాయించాలని ఆదేశించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను నమ్మిన వారు, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లే అభ్యర్థులపై దృష్టి సారించాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికే అమలు చేస్తున్న 'ఆరు గ్యారెంటీలు' , ఇతర అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించి, వారి మద్దతు పొందే నాయకులను గుర్తించడం ఈ ఎన్నికల్లో అత్యంత కీలకమని ఆయన పునరుద్ఘాటించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ప్రకారం, నామినేషన్ల స్వీకరణ ఇప్పటికే ప్రారంభమైన నేపథ్యంలో అభ్యర్థుల ఖరారు పక్రియను వేగవంతం చేయాలని భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. ఫిబ్రవరి 11న జరగనున్న పోలింగ్‌లో కాంగ్రెస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాల్లో విజయం సాధించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు , మున్సిపాలిటీ బాధ్యులు తదేక దృష్టితో పనిచేసి, ఫిబ్రవరి 13న వెలువడే ఫలితాల్లో పార్టీ జెండా ఎగిరేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

# అంగన్వాడీ టీచర్‌పై సర్పంచి కక్ష్య సాధింపు చర్యలు..

## టీచర్ వెటర్నరీ లీవ్ లో ఉండగా జెండా ఎగరవేయలేదంటూ ప్రచారం






**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 28:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండలం రొయ్యపల్లి అంగన్వాడీ టీచర్ గత ఆరు నెలలుగా ప్రసూతి సెలవుల్లో ఉండడం వల్ల తను విధులకు హాజరు కాలేదని ,అది తెలుసుకోకుండా స్తానిక సర్పంచి తనపై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతూ ఇబ్బందులకు గురిచేస్తున్నారని కాల్వ గడ్డ లక్ష్మీ ఆవేదన వ్యక్తం చేశారు.రిపబ్లిక్ డే సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి వెళ్లి అక్కడ గద్దె కు రంగులు వేయించి పోటోలు తీసి వివిధ పత్రికల్లో, మీడియా చానెల్స్ లో వేయించి నన్ను మానసికంగా ఇబ్బందులు పెడుతున్నారని ,ప్రస్తుతం తను బీరంగూడలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ఉన్నట్లు ఆమె కన్నీరు మున్నిరవుతూ తెలిపారు.గత ఆరునెలల క్రితం గర్భం దాల్చడంతో వైద్యుల సూచన మేరకు మెడికల్ సెలవులు అవసరమని తెలిసింది.దీంతో నాపై అధికారులకు తెలియజేయడంతో నా ఆరోగ్య పరిస్థితి అర్థం చేసుకొని తనకు మెడికల్ సెలవులు 6 నెలలు మంజూరు చేశారని అంగన్వాడీ టీచర్ లక్ష్మీ తెలిపారు.ఇవేవీ తెలుసుకోకుండా సర్పంచి ఆయన ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ తనను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆమె ఆవేదన వెల్లబోసుకుంది. కాగ ఆయా కూడా ప్రసూతి సెలవులలో ఉన్నందున ఇంచార్జి అంగన్వాడీ టీచర్ నెలనెలకు బాలింతలకు ,గర్భిణులకు,చిన్నపిల్లలకు సరిపడే సరుకులను పై అధికారుల సూచన మేరకు సరఫరా చేస్తున్నట్లు లక్ష్మీ పేర్కొన్నారు.ఒక మహిళా అంగన్వాడీ టీచర్ అని కూడా చూడకుండా నూతనంగా ఎన్నికైన సర్పంచి అంతారం పోఛాగౌడ్ తన పై కక్ష్య సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అంగన్వాడీ ప్రతిష్ఠను దెబ్బ తీయడానికి వాళ్ళే రాత్రికి రాత్రి గద్దెకు రంగులు వేసి,ముగ్గులు వేయించి జాతీయ పతాకాన్ని ఎగురవేయకుండా ఉంచి పోటోలు తీసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆరోపించారు.నా 20 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో ఎక్కడా కూడా చిన్న తప్పు చేయకుండా విధులను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.నాకు సంతానం లేనందున పాఠశాల విద్యార్థులే నా పిల్లలుగా భావిస్తూ విధులు నిర్వహిస్తున్నా,నా పై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.



## ఘనంగా మహాదేవునికి పూజలు అభిషేకలు

**పటాన్చెరు జనవరి 28ప్రభాత సూర్య:** మండలం లోని మహాదేవుని ఆలయం పటాన్చెరు చైతన్య నగర్ ఆలయంలో ప్రతిరోజు ఉదయం 4 గంటల నుండి ఓం నమః శివాయ నామస్మరణతో సందడిగా మారిపోయింది భారీగా శివ స్వాములు అక్కడ సన్నిధానం నివాసం ఏర్పాటు చేసుకుని ఉంటున్నారు శివ స్వాములు మాట్లాడుతూ ఆలయ ధర్మకర్తలు గూడెం యాదమ్మ మైపాల్ రెడ్డి ఎమ్మెల్యే పటాన్చెరు గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి మరియు ఆలయ కమిటీ అన్ని విధాలుగా అక్కడ నివసించడానికి వసతులు చాలా బాగా ఏర్పాటు చేశారు అని ఆనందం వ్యక్తం చేశారు ఆలయ కమిటీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటున్నారు అని తెలిపారు అధ్యక్షులు గంగిశెట్టి రామకోటి జాయింట్ సెక్రటరీ కుమారగుడెం వెంకటేష్ మాట్లాడుతూ రోజు రోజుకి స్వాములు భారీగా తరలి రావడం జరుగుతుంది స్వాములకి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకుంటున్నాము అని తెలిపారు ఈ కార్యక్రమం లో భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపల్ 4వ వార్డు సిపిఎం అభ్యర్థి వడ్డెపల్లి యాదగిరి ని గెలిపించండి

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపు






**భూదాన్ పోచంపల్లి, జనవరి 28( ప్రభాత సూర్య):** నిరంతరం ప్రజా ఉద్యమాల్లో, పోరాటాలలో ముందుండి పని చేస్తున్న 4వ వార్డు సిపిఎం పార్టీ అభ్యర్థి వడ్డెపల్లి యాదగిరి ని గెలిపించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా పిలుపునిచ్చారు. బుధవారం పోచంపల్లి లోని భవన నిర్మాణ కార్మిక సంఘం భవనంలో జరిగిన సిపిఎం పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశంలో నర్సింహ పాల్గొని మాట్లాడుతూ పోచంపల్లి మున్సిపల్ ఎన్నికల్లో 4వ వార్డు నుండి సిపిఎం అభ్యర్థిగా వడ్డేపల్లి యాదగిరి పోటీ చేస్తున్నారని తెలియజేసినారు. సిపిఎం పార్టీ మున్సిపల్ పట్టణం ఏర్పడిన గత ఆరు సంవత్సరాల నుండి పట్టణ సమగ్రాభివృద్ధి కోసం అనేక ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించామని తెలిపారు. పట్టణంలో ఉన్న మురికి కాలువలు, రోడ్లు, వీధిలైట్లు అన్ని వార్డులలో ఏర్పాటు చేయాలని మున్సిపల్ కార్యాలయం ముందు పలుమార్లు పోరాటాలు కొనసాగించామని అన్నారు. పట్టణంలో పెద్ద చెరువులో మట్టి అమ్మొద్దని, ప్రభుత్వ స్థలాలను అక్రమంగా అమ్ముకోవద్దని ఉద్యమాలు నడిపి ప్రజల పక్షాన సిపిఎం పార్టీ నిలబడిందని తెలియజేశారు. పట్టణంలోని చేనేత కార్మికుల సమస్యలు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు, మున్సిపల్ కార్మికుల సమస్యలు, సంఘటిత, అసంఘటిత, అమాలి వర్కర్స్ ల సమస్యలను పరిష్కరించాలని నిరంతరాయంగా సిపిఎం పార్టీ పోరాటాలు నడుపుతోందని తెలిపారు. పోరాటల చరిత్ర కలిగిన సిపిఎం పార్టీ రానున్న కాలంలో పోచంపల్లి పట్టణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించడానికి, మున్సిపల్ సమావేశాల్లో ప్రజల వానిని, బానిని వినిపించడానికి నాలుగో వార్డు నుండి కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న వడ్డేపల్లి యాదగిరిని వార్డులోని ప్రజలందరూ అత్యధిక ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సింహ కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొట రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు మంచాల మధు, పట్టణ కమిటీ సభ్యులు బుగ్గ లక్ష్మయ్య తో పాటు పార్టీ సభ్యులు, వార్డు ప్రజలు చంద్రకళ, అనసూయ, రామచంద్రం, బాలయ్య, రాజన్ బాబు, కుమార్, మంగమ్మ, యాదమ్మ, అండాలు, మంజుల, ఉషయ్య, రమేష్ , వెంకటమ్మ , దానయ్య, నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలి

### సిఐటియు యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు నర్సిరెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 28(ప్రభాత సూర్య):** గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేసి ఎంపీడీవో కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా హాజరైన సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దోనూరు నర్సిరెడ్డి మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు సరైన సమయంలో జీతాలు రాకపోవడం వల్ల పస్తువులతో, కాలం గడుపుతున్నారు, ఒక్కొక్క గ్రామపంచాయతీలో 20 నెలల నుంచి జీతాలు రావడం లేదని, మండలంలో 175 మంది గ్రామపంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారు వీరిలో 101 మందికి మాత్రమే ఆన్లైన్ చేశారు మిగతా వారిని ఆన్లైన్ చేయకుండా నెలకు నాలుగు నుంచి ఐదు వేల జీతం ఇస్తూ బానిస ఆన్లైన్లో పేరు ఉన్న జనగాం వారికి కూడా సంవత్సర కాలం నుండి జీతాలు రావట్లేదు ఆన్లైన్లో పేర్లు లేని వారికి 20 నెలల నుంచి జీతాలు రావట్లేదు ఇందువల్ల కార్మికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారు. ఆన్లైన్ గాని కార్మికులందరినీ ఆన్లైన్ చేయాలని సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని 2024లో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేశారు ఈ సమ్మె కాలం జీవితం కూడా ఇంతవరకు ఇవ్వలేదు సమ్మె కాలం జీతం ఇవ్వాలని మల్టీపర్ప విధానం రద్దు చేయాలని జీవో 51 ని సవరించాలని వాటర్ మిలన్ సైకిలు బ్యాటరీ ఇవ్వాలని ఎలక్ట్రిషన్ పనిచేసే వారికి సేఫ్టీ మెథడ్స్ ఇవ్వాలని తదితర డిమాండ్లు పరిష్కరించాలని కోరుతూ కోరుతున్నాం.ఈ డిమాండ్లను పరిష్కరిష్కారం చేయని యెడల కార్మికులందరిని సమీకరించి ప్రభుత్వంపై పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని హెచ్చరించి నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్ యూనియన్ గౌరవాధ్యక్షులు ముత్యాల చంద్రకాంత్, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి రేవనపల్లి వీరస్వామి, భద్రగోని వెంకటేశం, మెగావాత్ విజయ, చంద్రయ్య, మెగావత్ కోమా, వాంకుడోత్ మోత్యా, రేవనపల్లి లక్ష్మమ్మ చుక్క గాలయ్య. తదితరులు పాల్గొన్నారు


## రసాయన శాస్త్రంలో ఎస్.డి.భవానీకి పీహెచ్.డీ.



**పటాన్చెరు జనవరి 28ప్రభాత సూర్య:** మండలం లోని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్, రసాయన శాస్త్ర విభాగం పరిశోధక విద్యార్థిని ఎస్.డి.భవానీ డాక్టరేట్ కు అర్హత సాధించారు. 'గాడోలియనం-డోప్ చేయబడిన నికెల్ ఫెర్రైట్ నానోపార్టికల్స్ యొక్క లక్షణాలపై భస్మీకరణ ఉష్ణోగ్రత, కూర్పు యొక్క ప్రభావం'పై ఆమె అధ్యయనం చేసి, సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు.ఈ పరిశోధనకు మార్గదర్శనం వహిస్తున్న గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.పూర్ణచంద్రరావు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు.డాక్టర్ భవానీ అధ్యయనం, సోల్-జెల్ ఆటో-దహన పద్ధతిని ఉపయోగించి జీడీ-డోప్డ్ నికెల్ ఫెర్రైట్ నానోపార్టికల్స్ యొక్క సంశ్లేషణ, లక్షణాలను అన్వేషించినట్టు తెలియజేశారు. వాటి నిర్మాణ, క్రియాత్మక లక్షణాలపై కాల్సినేషన్ ఉష్ణోగ్రత ప్రభావాన్ని పరిశీలించామన్నారు.ఈ పరిశోధన ఫలితాలు అధిక-ఫ్రీక్వెన్సీ ఎలక్ట్రానిక్స్, మాగ్నెటిక్ పరికరాలు, ఈఎంఐ షీల్డింగ్, మైక్రోవేవ్ టెక్నాలజీలలో అనువర్తనాల కోసం ఈ నానోమెటీరియల్ల సామర్థ్యాన్ని హైలైట్ చేస్తాయని తెలిపారు.డాక్టర్ భవానీ సిద్ధాంత వ్యాసం పీహెచ్.డీ. పట్టాకు అర్హత సాధించడం పట్ల గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు, గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రెజా, రసాయన శాస్త్ర విభాగాధిపతి డాక్టర గౌసియా బేగం, పలు విభాగాల అధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది తదితరులు అభినందనలు తెలియజేసినట్టు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పని చేయాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి



**ఖమ్మం( సూర్య ప్రతినిధి ):** పత్రికలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేయాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దూరిశెట్టి అన్నారు.నిన్న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అక్షిత జాతీయ దినపత్రిక క్యాలెండర్ ని అక్షిత దినపత్రిక ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో షేక్ సయ్యద్ ఖాసింతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పత్రికలు తమ విశ్వాసనీయతను కోల్పోకుండా ప్రజలకు బాసటగా నిలవాలన్నారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యువగళం పత్రిక ఎడిటర్ తాళ్లపల్లి అశోక్ పాల్గొన్నారు.

## అమరుల ఆశయాలు సాధిస్తాం : సీపీఐ




**సంస్థాన్ నారాయణపురం,జనవరి28(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లాసంస్థాన్ నారాయణపురం మండల జనగాం గ్రామంలో కామ్రేడ్ శనిగల సాలయ్య 17 వ వర్ధంతి సందర్భంగా సిపిఐ నాయకులు సాలయ్య అమర స్థూపానికి పూల మాల వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాలు మౌనం పాటించారు.అనంతరం సిపిఐ నాయకులు మాట్లాడుతూ కామ్రేడ్ సాలయ్య సిపిఐ పార్టీకి చేసిన సేవలను స్మరించుకున్నారు.దోపిడీ వర్గం ఉన్నంత వరకు పీడిత ప్రజల అభ్యున్నతి కోసం పోరాటాలు సాగుతూనే ఉంటాయని,పేదల కోసం ప్రాణాలు ధారపోసి అమరులైన వారి ఆశయ సాధనకు కలిసి కట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.కామ్రేడ్ సాలయ్య భౌతికంగా దూరమై 17 ఏళ్లు అవుతున్న ఇప్పటికీ వారి పోరాటాలు ఈ ప్రాంతంలో ప్రతిధ్వనిస్తూనే ఉన్నాయని,ప్రజల కోసం వారు వేగు చుక్కలై ప్రజల గుండెల్లో నిలిచారన్నారు.వారి త్యాగాలు,పోరాటాలు మరువ లేనివన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యవర్గ సభ్యులు మంచాల సైదులు,జనగాం గ్రామ శాఖ కార్యవర్గ సభ్యులు కొండూరు స్వామి,శనిగల వెంకటేశం,జంగయ్య, రాజు, కొండూరు చంద్రయ్య,వార్డ్ సభ్యులు కురుమిద్ద రవి,కొండూరు రవితేజ, ఏఐవైఫ్ సభ్యులు ఐతరాజు కిరణ్,కొండూరు వంశీ,రవి, లోడ గణేష్,శనిగల మహేష్,మనీ, మల్లికార్జున్,శనిగల పావని తదితరులు పాల్గొన్నారు.



## అధిక ధరలకు ఎరువులు అమ్ముతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షులు గొల్లపల్లి జయరాజు

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 28:** సంగారెడ్డి మండలం కుల్పగూరు గ్రామంలో అధిక ధరలకు విత్తనాలు పురుగుమందులు అమ్ముతున్న జీవన్ పెర్టిలైజర్ షాప్ పైన చర్యలు తీసుకోవాలని రైతు సంగం జిల్లా ఉపాధ్యక్షుడు గొల్లపల్లి జయరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేడు సంగారెడ్డి వ్యవసాయ కార్యాలయంలో శ్రవణ్ కుమార్కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంగారెడ్డి మండలంలోని జీవన్ పెటిలైజర్ షాపు యాజమాన్యం అమాయకమైన రైతులను మోసం చేస్తూ అధిక ధరలకు ఎరువులు, పురుగుల మందులు విక్రయిస్తున్నాడని వారిపైన తక్షణమే కలెక్టర్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతులు పిర్యాదు చేసిన స్పందించారా అనిప్రశ్నించారు.రైతులను మోసం చేస్తున్నా వారిపై చర్యలు తీసుకొని రైతులకు న్యాయం చేయాలని అన్నారు.లేకుంటే దీనిపైన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాజయ్య,జయపాల్ రెడ్డి మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థికసాయం అందజేసిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి



**సంస్థాన్ నారాయణపూరశీ, జనవరి 28(ప్రభాత సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపూరశీ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన అంతటి సుగుణమ్మ అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ ద్వారా అందజేశారు.అధైర్యపడొద్దని సుగుణమ్మ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు . ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కట్ల వనజ భాస్కరాచారి,పందుల యాదగిరి గౌడ్,యూసఫ్ ఖాన్,గునిగంటి రాజు,వీరమల్ల యాదయ్య, అర్షద్, సాధక్, బానోట్ కిరణ్,సింగం కృష్ణ, మొగుదాల యాదగిరి,పాలకూర్ల జంగయ్య,రాజు,రాపర్తి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీలో నామినేషన్ల ప్రక్రియ షురూ

## తొలి రోజు బీఆర్ఎస్ 02, కాంగ్రెస్ 04 నామినేషన్ల దాఖలు...








**చౌటుప్పల్.జనవరి 28. ప్రభాత సూర్య :** తెలంగాణ రాష్ట్ర రెండవ మున్సిపల్ సాధారణ ఎన్నికలు 2026లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ చురుగ్గా సాగుతోంది. ఎన్నికల షెడ్యూల్ ప్రకారం మొదటి రోజైన బుధవారం వివిధ వార్డుల నుండి మొత్తం 6 నామినేషన్లు స్వీకరించబడినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.

బుధవారం నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల వివరాలు వార్డుల వారీగా ఈ క్రింది విధంగా ఉన్నాయి 2వ వార్డు కాంగ్రెస్, 5వ వార్డు బి.ఆర్.ఎస్,9వ వార్డు కాంగ్రెస్, 13వ వార్డు బి.ఆర్.ఎస్, 14వ వార్డు కాంగ్రెస్, 16వ వార్డు కాంగ్రెస్ పార్టీకి చెందిన అభ్యర్థులు మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల ద్వారా అధికారులకు అందజేయగా నామినేషన్లను అధికారులు స్వీకరించారు. నామినేషన్ల దాఖలుకు చివరి గడువు జనవరి 30 వరకు ఉన్నందున, రాబోయే రెండు రోజుల్లో మరిన్ని నామినేషన్లు వచ్చే అవకాశం ఉందని అధికారులు భావిస్తున్నారు. ఈ ప్రక్రియ అంతా ప్రశాంతంగా, నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని, నామినేషన్ల స్వీకరణ కోసం పటిష్ట ఏర్పాట్లు చేశామని అసిస్టెంట్ డిస్ట్రిక్ ఎలక్షన్ అథారిటీ, చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ గుత్త వెంకట్రాంరెడ్డి తెలిపారు.

# ఎన్నికల విధులను నిష్పక్షపాతంగా నిర్వర్తించాలి .....






## అడిషనల్ కలెక్టర్ పాండు

## నిఘా బృందాలకు దిశానిర్దేశం

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 28:** ఎంతో బాధ్యతతో కూడుకుని ఉండే ఎన్నికల విధులను పూర్తి పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వర్తించాలని అడిషనల్ కలెక్టర్ పాండు సూచించారు.మున్సిపల్ ఎన్నికలను పురస్కరించుకుని స్టాస్టిక్ సర్వైలెన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా బృందాల అధికారులకు, జోనల్ అధికారులకు బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.శిక్షణ కార్యక్రమంలో అభ్యర్థుల ప్రచార సరళి పరిశీలన, ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే చర్యలను నిరోధించడం, ఫిర్యాదులపై తక్షణమే స్పందించడం, నిరంతర తనిఖీల నిర్వహణ తదితర అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి,జోనల్ అధికారుల విధులు,బాధ్యతలు,తీసుకోవాల్సిన జాగ్రత్తలపై మాస్టర్ ట్రైనర్ కృష్ణ కుమార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ, నిఘా బృందాలు సమర్థవంతంగా, నిబద్ధతతో విధులు నిర్వహించాలని హితవు పలికారు. ఎన్నికల సంఘం నిబంధనలను తు.చ తప్పకుండా పాటించాలని, సూచించారు. ఓటర్లను ప్రలోభాలకు గురిచేసే విధంగా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు వచ్చిన వెంటనే స్పందించి క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. తనిఖీల సమయంలో సాధారణ ప్రజలకు అనవసర ఇబ్బందులు ఏర్పడకుండా సంయమనంతో వ్యవహరించాలని, ఎన్నికల వ్యయం, ప్రచార సరళి, ప్రలోభాల విషయంలో నిఘా బృందాలు క్రియాశీలక పాత్ర పోషించాలని సూచించారు.ఈ సమావేశంలో ట్రైనింగ్స్ నోడల్ అధికారి రామాచారి, ఎం సి సి నోడల్ అధికారి జగదీష్, జోనల్ అధికారులు, ఎస్ ఎస్ టి, ఎఫ్ ఎస్ టి. అధికారులు పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులు నిర్వర్తించాలి

### జనరల్ అబ్జర్వర్ ఉదయ్ కుమార్, ఐఏఎస్

### మున్సిపల్ ఎన్నికల ఏర్పాట్లపై సాధారణ పరిశీలకుల సమీక్ష

### ఎన్నికల ఏర్పాట్లను వివరించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 28:** జిల్లాలో మున్సిపల్ ఎన్నికలను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ఆయా నోడల్ అధికారులు సమన్వయంతో తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్, ఐఏఎస్ సూచించారు.బుధవారం కలెక్టరేట్?లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు ఉదయ్ కుమార్ నోడల్ అధికారులతో సమావేశమై, జిల్లాలో జరుగనున్న మున్సిపల్ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, జిల్లాలోని 11 మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్ల వివరాలను సాధారణ పరిశీలకులకు వివరించారు. నేటి నుండి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందని, రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం మున్సిపల్ ఎన్నికలు జరగనున్నట్లు తెలిపారు. అన్ని శాఖల సమన్వయంతో అవసరమైన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు పేర్కొన్నారు.సమీక్ష సమావేశంలో ఆయా నోడల్ అధికారులకు కేటాయించిన విధుల అమలు పురోగతి, ఇప్పటివరకు చేపట్టిన చర్యలపై సాధారణ పరిశీలకులు వివరంగా ఆరా తీశారు. దీనిపై నోడల్ అధికారులు తమ బాధ్యతల పరిధిలో చేపట్టిన చర్యలను పరిశీలకులకు వివరించారు. ఈ సందర్భంగా సాధారణ పరిశీలకులు పలు సూచనలు చేసి, ఎన్నికల ప్రక్రియను ఎటువంటి లోపాలు లేకుండా నిర్వహించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ పాండు, నోడల్ అధికారులు జానకి రెడ్డి, వెంకటేశ్వర్లు, ఎస్.బి. రామాచారి, అఖిలేష్ రెడ్డి, అరుణ, తులచ్య నాయక్, జగదీష్, కిరణ్ కుమార్, చలపతిరావు, బాల్ రాజ్, విజయలక్ష్మి, స్వప్న, ఎన్నికల విభాగపు అధికారులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభ్యర్థులను ప్రకటించిన టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి....



**ఆలేరు : జనవరి 28 . ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక కాంగ్రెస్ కార్యాలయంలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ సందర్భంగా సన్నాక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర సర్పంచుల ఫోరం అధ్యక్షులు బిర్లా శంకర్, బ్లాక్ అధ్యక్షులు వీరసరపు యాదగిరి గౌడ్ పాల్గొని మున్సిపల్ కౌన్సిలర్ బరిలో ఉన్న 12 అభ్యర్థులను 1 వార్డు చింతలపాలెం సునీత శ్రీనివాస్ రెడ్డి ,2 వార్డు వానరాశి మరియమ్మ మార్కు, మూడోవాడు సందిల సురేష్ గౌడ్, నాలుగో వార్డ్ గుత్త సమంత రెడ్డి, ఐదవ వార్డు చింతకింది మురళి, ఆరో వార్డు అంగడి ఆంజనేయులు, ఏడో వార్డు బీజాని బాలమణి భాస్కర్, 8 వార్డు పాము అనిత, 9 వ వార్డు పస్తం ఆంజనేయులు, 10 వార్డు మల్లెల సరిత శ్రీకాంత్, 11వ వార్డు జూకంటి సంపత్, 12వ వార్డు జెట్ట నిరజా సిద్దులు బి ఫాం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజలకు తెలిసే విధంగా చేయాలని. అభ్యర్థులను గెలిపించి ఎమ్మెల్యేకు బహుమతిగా అందజేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. సంక్షేమ పథకాలే కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిస్తాయని థిమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నీలం పద్మ, సీనియర్ నాయకులు కట్టెగుమ్ముల సాగర్ రెడ్డి, ఎగ్గిడి శ్రీశైలం, చింతలపాణి శ్రీనివాస్ రెడ్డి, ఎండి జైనుద్దీన్, బరిలో ఉన్న అభ్యర్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ మహిళల ఆరోగ్య రక్షణే లక్ష్యం






### సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్.

### ఆరోగ్య మహిళ పీహెచ్సీలు, మొబైల్ క్యాంపులతో మహిళలకు వైద్య సేవలు...

### జిల్లా కలెక్టర్ పి .ప్రావీణ్య .

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 28:** గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు వచ్చే రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్‌ను తొలి దశలోనే గుర్తించి ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కీలక ముందడుగు వేసిందని సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ అన్నారు.తెలంగాణ ప్రభుత్వం సొసైటీ ఫర్ ఎలిమినేషన్ ఆఫ్ రూరల్ పావర్టీ గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలోబుధవారం సంగారెడ్డి లోని ఎస్ ఎస్ గార్డెన్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమానికి సెర్ఫ్ సీఈవో దివ్య దేవరాజన్తో పాటు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా సెర్ఫ్ సీఈఓ దివ్య దేవరాజన్ మాట్లాడుతూ మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా గ్రామ స్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ఉచిత స్క్రీనింగ్ పరీక్షలు, వైద్య సలహాలు అందిస్తామని తెలిపారు. క్యాన్సర్‌పై ఉన్న భయాలు, అపోహలను తొలగించి మహిళల్లో ధైర్యం నింపడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు.గ్రామీణ మహిళలు తమ ఆరోగ్యాన్ని పక్కన పెట్టి కుటుంబం కోసం ఎక్కువగా శ్రద్ధ చూపుతారని, దీనివల్ల అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయని అన్నారు . మహిళలకు ప్రధానంగా వచ్చే క్యాన్సర్లు రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ అని, వీటిని తొలి దశలోనే గుర్తిస్తే పూర్తిగా అరికట్టే అవకాశం ఉందన్నారు.ఇందిరా మహిళా శక్తి, మహిళల కు ముందుగా అవగాహన కల్పించి వారి ద్వారా మహిళలందరికీ విస్తృత అవగాహన కల్పించడంతో క్యాన్సర్ ను అరికట్టవచ్చని అన్నారు.మహిళలు తప్పనిసరిగా తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని, అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో ఎత్తు, బరువు తక్కువ పిల్లలను గుర్తించి పౌష్టికాహారం అందించాలని అన్నారు. ఎన్ ఆర్ .ఇ జి ఎస్ కార్యక్రమం ద్వారా న్యూట్రిషన్ గార్డెన్లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా 13 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆరోగ్య మహిళ పీహెచ్సీలుగా గుర్తించామని తెలిపారు. అక్కడ మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. జిల్లాలో మహిళా ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధతో మొబైల్ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఏసీ బస్సులతో కూడిన ఈ మొబైల్ క్యాంపుల్లో ఆధునిక వైద్య పరికరాలు, వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. మేజర్ జీపీలలో, మండల కేంద్రాలలో ఈ మొబైల్ క్యాంపులు నిర్వహిస్తున్నామని చుట్టుపక్కల ప్రాంతాల మహిళలు మొబైల్ క్యాంపులనువినియోగించుకోవాలని సూచించారు. మహిళలు సంకోచం విడిచిపెట్టి రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలని కోరారు.జిల్లాలో ప్రతి గ్రామానికి ఈ అవగాహన కార్యక్రమం చేరేలా చర్యలు తీసుకోవాలని మహిళాసంఘాలకు సూచించారు. అవసరమైన మహిళలకు మెరుగైన వైద్య చికిత్స అందేలా జిల్లా యంత్రాంగం సమన్వయంతో పని చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రాన్యూల్స్ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఉమా చిగురుపాటి , ఏఐజి హాస్పిటల్ అంకాలాజిస్ట్ ఆంకోప్లాస్టిక్ సర్జన్, యూసీ బ్రెస్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రజ్ఞ చిగురుపాటి నర్రా , జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులు , ఎస్ హెచ్ జి గ్రూప్ మహిళా సభ్యులు ,తదితరులు పాల్గొన్నారు.





## ప్రారంభమైనా నామినేషన్ల ప్రకియ

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ సందర్భంగా బుధవారం రోజున మున్సిపాలిటీ నందు 10 నామినేషన్లు స్వీకరించడం జరిగింది. 2 వార్డ్ నుండి 2 నామినేషన్లు మూడో వార్డ్ నుండి ఒక నామినేషన్, ఐదవ వార్డ్ నుండి ఒక నామినేషన్ ఆరో వార్డు నుండి రెండు నామినేషన్లు ఏడవ వార్డ్ నుండి ఒక నామినేషన్ 8వ వార్డు నుండి ఒక నామినేషన్ 10 వార్డ్ నుండి 1 నామినేషన్ 11 వ వార్డు నుంచి 1నామినేషన్ ఒకటవ వార్డు, నాలుగో వార్డ్, 9వ వార్డు, 12వార్డు నందు ఎటువంటి నామినేషన్లు రాలేదు.జిల్లా కలెక్టర్ హనుమంతరావు, మున్సిపాలిటీ ఎలక్షన్ స్పెషల్ అధికారి ఆర్డీవో కృష్ణారెడ్డి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, తాసిల్దార్ ఆంజనేయులు ,ఆర్వోలు, అసిస్టెంట్ ఆర్వోలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 42 వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఎం. అనురాధ నాగరాజు




**నల్గొండ ప్రభాత సూర్య:** భారత రాష్ట్ర సమితి నల్గొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల టిఆర్ఎస్ పార్టీ 42వ వార్డ్ అభ్యర్థిగా ఎం అనురాధ నాగరాజులను మొదటి జాబితాలో ప్రకటించారు. ఈ సందర్భంగా అనురాధ నాగరాజులు మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ప్రకటించడం కంచర్ల భూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. 42 వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, అనేక సేవా కార్యక్రమంలో పాల్గొన్నాను. వారి ఆశీర్వాదంతో ఈనెల 11వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## మున్సిపాల్ అభ్యర్థులను ప్రకటించిన బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సునీత మహేందర్ రెడ్డి ...



**ఆలేరు : జనవరి 28: ప్రభాత సూర్య:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం రోజున స్థానిక దొంతూరి సోమిరెడ్డి గార్డెన్ లో ఎన్నికల ప్రక్రియ భాగంగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన 12 వార్డుల అభ్యర్థులు టిఆర్ఎస్ పట్టణ మున్సిపల్ అభ్యర్థుల జాబితా

1 st పాకాల మౌనిక 2 nd. మోతే కనకమ్మ 3 rd. యాట శివ 4 th. బీజని కళ్యాణి 5 th. మొరిగాడి మాధవి 6 th. రాయపురం శ్రీనివాస్

7 th బింగి లత 8 th. పాసికంటి శ్రీనివాస్ 9 th. కందుల బాబు

10 th. పో రెడ్డి జయ 11 th. పంతం కృష్ణ 12 th. మొర్తల సునీత అభ్యర్థులను ప్రకటించిన మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని సూచించారు. అభ్యర్థుల గెలుపు కొరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం కృషి చేయాలని అన్నారు. అనంతరం కాంగ్రెస్, బిజెపి పార్టీ నుండి భారీగా బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ వస్పరి శంకరయ్య, మండల అధ్యక్షుడు గంగుల శ్రీనివాస్ యాదవ్, మాజీ జడ్పిటిసి బొట్ల పరమేశ్వర్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ మొగులుగాని మల్లేశం, మాజీ జిల్లా గ్రంధాలయ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, సిరిగిరి విద్యాసాగర్, రచ్చ రామ్ నరసయ్య, కోటగిరి అంజయ్య, క్యాసగల్ల అనసూయ, గ్యాదపాక నాగరాజు, జూకంటి జెల్లి నరసింహులు, జూకంటి శ్రీకాంత్, కొలుపుల హరినాథ్, రాయపురం నరసింహులు, కందుల శంకర్, ఆరుట్ల లక్ష్మి ప్రసాద్ రెడ్డి, శోభన్ బాబు, పూల శ్రవణ్, పత్తి వెంకటేష్, కుండే సంపత్, దయ్యాల సంపత్, జూకంటి పెద్ద ఉప్పలయ్య ,గట్టు రాజు, ఆలేటి బాలకిషన్, మొరిగాడి ఇందిరా, సీసా మహేశ్వరి, వసంత, కటకం బాలరాజు, ఎండి జమాల్, బాసాని ప్రశాంత్, ఎండి పాయెజ్ , చింటూ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండలో కత్తెర గుర్తుపై పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలి - వట్టే జానయ్య




**నల్గొండ ప్రభాత సూర్య:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ సమక్షం లో పార్టీలో చేరిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు వార్డులకు చెందిన యువకులు తెలంగాణ రాష్ట్రంలో 78 ఏళ్ల తర్వాత మెజార్టీ రాష్ట్ర ప్రజల తరుపున ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేతృత్వం లో ఏర్పడిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల పక్షాన ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించాం. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని కేవలం తక్కువ మంది ఉన్న వర్గాలు ఇన్నాళ్లు రాజ్యాధికారం చెలాయించారు. 18 మున్సిపాలిటీలు, నల్గొండ కార్పొరేషన్ లో కత్తెర గుర్తు పై పోటీ చేస్తున్న సబ్బండ వర్గాల ప్రతినిధులను ఆదరించవలసిందిగా మెజార్టీ వర్గాలను కోరుతున్నాం. 78 ఏళ్ల నుండి మెజార్టీ ప్రజల పై కేవలం పిడికెడు మంది ఉన్న వర్గాలు అధికారం చెలాయించాయి. ఇప్పటి కైనా మెజార్టీ ప్రజల పక్షాన మన ఓట్లు మనమే వేసుకోవాలని పిలుపునిస్తున్నాం. సబ్బండ వర్గాల ప్రజల పోరాటం తో అధికారం లోకి వచ్చిన బిఆర్ఎస్ గడిల పాలన తో ప్రజలకు అన్యాయం చేసింది. కాంగ్రెస్ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో మోసం చేయడమే కాకుండా మరోసారి రిజర్వేషన్ పేరుతో మోసం చేసింది. అగ్రవర్ణాల పరిపాలనలో నిత్య దోపిడి కొనసాగింది. బాత్రూమ్ నిర్మాణానికి 70 లక్షల రూపాయల ఖర్చు చేస్తూ బలహీన వర్గాల బాధలు మాత్రం పట్టించుకోవడం లేదు. విద్య, వైద్యం కూడా అగ్రవర్ణాల చేతిలో ఉండడం వల్ల బలహీన వర్గాలు అన్యాయానికి గురవుతున్నాయి. విజ్ఞులైన మేధావులు కత్తెర గుర్తు మీద పోటీ చేస్తున్న అభ్యర్థులను ఆదరించాలని, ఉమ్మడి జిల్లాలోని అన్ని మున్సిపాలిటీ లలో అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నాం. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ లో 48 వార్డులలో మా పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారు. అగ్రవర్ణ పార్టీలను పాతర వేసేలా పెద్ద ఎత్తున యువత మా పార్టీలో చేరుతున్నారు. 2028లో జరిగే శాసనసభ ఎన్నికలలో బీసీ నే తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్ట రాష్ట్ర మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ నీరజా గౌడ్ , సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు మామిడి అంజయ్య , మహిళా అధ్యక్షురాలు కొన్నే మంజుల, ప్రధాన కార్యదర్శి నారాయణ దాస్ కవిత , ఆత్మకూర్ మండల అధ్యక్షులు బోల్లే సైదులు, ఉమ్మడి నల్లగొండ సోషల్ మీడియా కన్వీనర్ సాయి, వినోద్, చారి, రఫీ,షఫీ, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సాపూర్ పట్టణంలో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం





పాల్గొన్న ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ వెంకట్రాంరెడ్డి. ..

**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 28:** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందని ఎమ్మెల్సీ బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి వెంకట్ రాం రెడ్డి, ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.బుధవారం నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని వారు మాట్లాడారు.గత బి ఆర్ ఎస్ హయాంలో నే నర్సాపూర్ మున్సిపాలిటీ అభివృద్ధి జరిగిందన్నారు.కావున మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాలని వారు కార్యకర్తలకు సూచించారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో లేకున్నా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందని ఎమ్మెల్యే తెలిపారు. టిఆర్ఎస్ పాలనలోనే అటుపల్లెలు, ఇటు పట్టణాలు అభివృద్ధి చెందాయని ఆమె తెలిపారు. పట్టణాల్లో రేషన్ కార్డులు, మహిళలకు పెన్షన్లు, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సిసి రోడ్లు, అంతర్గత మరుగుదొడ్లు, వీధిలైట్లు, డబల్ బెడ్ రూములు, ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు బిఆర్ఎస్ పాలనలోనే సాధ్యమయ్యాయని ఆమె పేర్కొన్నారు. నేటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అమలు కాని ఎన్నో హామీలు ఇచ్చి మొండి చేయి చూయించిందని తెలిపారు. అందుకే నర్సాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్కు బుద్ధి చెప్పి బిఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు సూచించారు.ఈ ఎన్నికల్లో కార్యకర్తలందరూ కలసి గట్టుగా ఉండి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి అన్నారు.

# నల్గొండ కార్పొరేషన్ 16 వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా ఏర్పుల తర్షణ రవి



**నల్గొండ ప్రభాత సూర్య:** భారత రాష్ట్ర సమితి నల్గొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ 16 వ వార్డ్ అభ్యర్థిగా ఏర్పుల తర్షణ రవి నీ మొదటి జాబితాలో ప్రకటించారు. ఈ సందర్భంగా ఏర్పుల తర్షణ రవి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ప్రకటించడం మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. 16 వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, అనేక సేవా కార్యక్రమంలో పాల్గొన్నాను. వారి ఆశీర్వాదంతో ఈనెల 11వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

# నల్గొండ కార్పొరేషన్ 31 వార్డు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా మిర్యాల జ్యోతి స్వామి



**నల్గొండ ప్రభాత సూర్య:** భారత రాష్ట్ర సమితి నల్గొండ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ 31 వ వార్డ్ అభ్యర్థిగా మిర్యాల జ్యోతి స్వామి నీ మొదటి జాబితాలో ప్రకటించారు. ఈ సందర్భంగా మిర్యాల జ్యోతి స్వామి మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి అభ్యర్థిగా ప్రకటించడం మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. 31వ వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ నిరంతరం వారి కష్టసుఖాలలో పాలుపంచుకుంటానని, అనేక సేవా కార్యక్రమంలో పాల్గొన్నాను. వారి ఆశీర్వాదంతో ఈనెల 11వ తేదీన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలలో కారు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.


# ఎంతటి వారైనా లా అండ్ ఆర్డర్ను అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్సై యుగంధర్ రెడ్డి



**పెబ్బేరు జనవరి 28 ప్రభాత సూర్య:** మున్సిపల్ ఎన్నికలలో ఎంతటి వారైనా లా అండ్ ఆర్డన్ను అతిక్రమిస్తే చర్యలు కఠినంగా శిక్షిస్తామని బుధవారం పెబ్బేరు ఎస్సై యుగంధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 27 వ తారీకు మంగళవారం నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినందున ఎవరైనా వ్యక్తులు .50 వేల కంటే ఎక్కువ మొత్తంలో తీసుకువెళ్తే తప్పనిసరిగా వాటికి సంబంధించిన ఆధారాలు కూడా తమ వద్ద ఉంచుకోవాల్సి ఉంటుంది. లేనిచో అట్టి డబ్బులను సీజ్ చేయడానికి వెనుకాడబోమని ఆయన అన్నారు. అంతేకాక పార్టీల మీద కానీ, పార్టీలకు చెందిన వ్యక్తుల పైన గాని, ఇతర వక్తుల పైన గాని విమర్శలు చేస్తున్నట్టు వాట్సాప్ గ్రూప్ లలో ఏదైనా మెస్సెజ్ లు పోస్ట్ చేసినా లేదా ఫార్వర్డ్ చేసినా అట్టి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు, వాట్సప్ గ్రూపులకు సంబంధించిన అడ్మిన్ ఎవరైతే ఉంటారో వారిపై కూడా కేసు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటాం

**తుర్కయంజాల్,జనవరి 28, ప్రభాత సూర్య:** ఆదిభట్ల సర్కిల్ పరిధి తుర్కయంజాల్ డివిజన్ లో ఆరుగురికి ఇందిరమ్మ ఇండ్లు శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి సహకారంతో ఇందిరమ్మ కమిటీ సభ్యులు బొక్క వంశీధర్ రెడ్డి,కొర్ర నరేందర్ సమక్షంలో ప్రొసీడింగ్స్ లబ్ధిదారులకు అందజేశారు. ఇంజాపూర్ గ్రామానికి చెందిన లబ్దిదారులు వంకుడావత్ మంగమ్మ, జటవత్ విజయ లక్ష్మి, ఇస్లావత్ లక్ష్మి, నేనావత్ శమంతా,మల్లెల సులోచన, బి కృష్ణ ప్రొసీడింగ్స్ అందుకున్నారు.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేద కుటుంబానికి అండగా ఉంటుందని కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడు మేము రుణపడి ఉంటామని లబ్ధిదారులు తెలిపారు.



# రిజిస్ట్రేషన్ శాఖలో కీలక సంస్కరణలు

### ప్రభుత్వంపై భారం లేకుండా సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల నిర్మాణం.

### భూభారతితో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం .....

### రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ & సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.





**ప్రభాత సూర్య సంగారెడ్డి ప్రతినిధి జనవరి 28:** స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను పూర్తిగా పారదర్శకంగా, అవినీతి రహితంగా ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక సంస్కరణలు అమలు చేస్తోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పటాన్‌చెరు మండలం కర్ధనూర్ గ్రామంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాల కాంప్లెక్స్‌కు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంప్స్ మరియు సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సౌకర్యవంతంగా, అత్యాధునిక సదుపాయాలతో, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలతో సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను రాష్ట్ర వ్యాప్తంగా దశలవారీగా నిర్మిస్తున్నామన్నారు. మొదటి విడతగా ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోపల ఉన్న 39 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ఇంటిగ్రేటెడ్ కార్యాలయములో 11 క్లస్టర్లుగా ఏర్పాటు చేస్తున్నట్లు నిర్ణయించామని తెలిపారు . అందులో భాగంగా నేడు సంగారెడ్డి జిల్లా కర్ధనూర్‌లో శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు. దీనికి సుమారు మూడు ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు. 20వేల ఎస్ఎఫ్టీలో నిర్మిస్తున్నట్లు తెలిపారు.ప్రభుత్వంపై భారం పడకుండా ప్రైవేట్ భాగస్వామ్య విధానంలో రాజ్ పుష్ప ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఎక్స్‌ప్రెస్ ప్రైవేట్ లిమిటెడ్‌కు నిర్మాణ బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు. రాబోయే ఆరు నెలల్లో అధునాతన హంగులతో భవన నిర్మాణం పూర్తి చేయాలని సూచించినట్లు చెప్పారు. అలాగే కనీసం ఐదేళ్ల పాటు ఆయా భవనాల నిర్వహణ బాధ్యత కూడా నిర్మాణ సంస్థలదే ఉండేలా నిబంధనలు పొందుపరిచామని మంత్రి స్పష్టం చేశారు.ఈ సమీకృత సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలలోకొత్తగా పెళ్లి రిజిస్ట్రేషన్‌కు వచ్చే జంటలకు ,చిన్న పిల్లలతో వచ్చే తల్లులకు, దివ్యాంగులకు వయోవృద్ధులకు,పేద ప్రజలకుఅవసరమైన అన్ని అధునాతన హంగులతో ఫైవ్ స్టార్ వసతులతో, భవిష్యత్ తరాలకు ఉపయోగపడేలా సామాన్య ప్రజలకు అందుబాటులో తేనున్నామని తెలిపారు. భవిష్యత్తులో అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు శంకుస్థాపనలు చేసి, పూర్తి హంగులతో భవనాల నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.రాజ్ పుష్ప సంస్థ తమ స్వస్థలమైన కరీంనగర్ జిల్లాలో కూడా ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్టర్ కార్యాలయం నిర్మించేందుకు ముందుకు రావడాన్ని అభినందించారు. రాజ్ పుష్పతో పాటు అపర్ణ వంటి ఇతర సంస్థలు కూడా ముందుకు రావడం సంతోషకరమని అన్నారు.భవిష్యత్తులో మనిషికి ఆధార్ కార్డు ఉన్నట్లే, భూమికి భూధార్ మ్యాప్‌ను ప్రవేశపెట్టనున్నట్లు తెలిపారు. భూభారతి కార్యక్రమం ద్వారా ఎక్కడ రిజిస్ట్రేషన్ జరిగినా ఒకే ప్లాట్‌ఫారంలో భూమి వివరాలు, సరిహద్దులు, నిషేధిత సర్వే నెంబర్ల వివరాలు లభించే విధంగా వ్యవస్థను రూపొందిస్తున్నట్లు చెప్పారు. కొత్త యాప్ ద్వారా డబుల్, ట్రిపుల్ డాక్యుమెంట్ రిజిస్ట్రేషన్లు, ప్రభుత్వ భూములు అక్రమ రిజిస్ట్రేషన్లను జరుగకుండా ఉంటుందని స్పష్టం చేశారు. భూధార్ కార్డు పూర్తయ్యాక పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో భూ సమస్యలు శాశ్వతంగా పరిష్కారం అవుతాయని తెలిపారు. అధునాతన టెక్నాలజీతో భూములు సర్వే చేపడుతున్నామని అందుకు 5500 మంది లైసెన్స్ కలిగిన సర్వేయర్లను నియమించామని ,అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో సర్వేలు నిర్వహించేందుకు ఆధునిక పరికరాలు కొనుగోలు చేశామని చెప్పారు. భూ సమస్యలు తగ్గితే జాతీయ,అంతర్జాతీయ పెట్టుబడులు రాష్ట్రానికి మరింతగా వస్తాయని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రానికి పటాన్‌చెరు పారిశ్రామిక హబ్‌గా మారిందని చెప్పారు. గౌరవ ముఖ్యమంత్రి దావోస్ పర్యటనలో 'తెలంగాణ రైజింగ్ 2047' లక్ష్యంగా 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ సాధించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని ప్రపంచంలో మూడో స్థానానికి తీసుకురావాలంటే భూ సమస్యలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు.గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్ వల్ల ప్రజలకు అనేక భూ సమస్యలు వచ్చాయని, దాని కారణంగా ప్రజలు ఆందోళనలు చేశారని గుర్తు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భూభారతి చట్టం ద్వారా ఆ సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్లు & స్టాంప్స్ శాఖ కమిషనర్ రాజీవగాంధీ హనుమంతు మాట్లాడుతూ రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం సుమారు రూ.14,500 కోట్ల ఆదాయం సమకూరుతోందని తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం 144 సబ్ రిజిస్టర్ కార్యాలయాలు పనిచేస్తున్నాయని, ఓఆర్ఆర్ పరిధిలోని మరియు వెలుపల ఉన్న కార్యాలయాలను క్లస్టర్లుగా ఏర్పాటు చేసి సమీకృత భవనాలు నిర్మించాలనే నిర్ణయం ప్రభుత్వం తీసుకుందని చెప్పారు. పటాన్‌చెరు పరిధిలో సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయం మంజూరుతో పాటు సమీకృత సబ్ రిజిస్టర్ కార్యాలయ భవన నిర్మాణం చేపట్టినట్లు వివరించారు. ప్రతిరోజూ రిజిస్ట్రేషన్లు, స్టాంపు కొనుగోలు తదితర సేవల కోసం అధిక సంఖ్యలో ప్రజలు వస్తుంటారని, వారి సౌకర్యార్థం ఒకే భవనంలో అన్ని సేవలు అందించే విధంగా ఈ సమీకృత కార్యాలయాలను అత్యాధునిక హంగులతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అంజిరెడ్డి, టీజీఐఐసీ చైర్పర్సన్ నిర్మల జయప్రకాశ్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఫయీమ్, జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్లు , ఆర్డీఓ, జిల్లా సర్వే ల్యాండ్ రికార్డ్స్ అధికారి , రాజ పుష్ప ఇంఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండి శ్రీనివాస్ రెడ్డి ,రెవెన్యూ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, డాక్యుమెంట్ రైటర్లు, ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ గూటికి చేరిన 44 వార్డ్ డివిజన్ అభ్యర్థి : మాజీ కౌన్సిలర్ సమీ



**నల్గొండ ప్రభాత సూర్య :** కాంగ్రెస్ లో సముచిత స్థానం లభించినందునే నిర్ణయం.గతంలో టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ కండువా పుచ్చుకున్న సమీ.తిరిగి టిఆర్ఎస్ లోకి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి ఆధ్వర్యంలో చేరిక..టిఆర్ఎస్ కండువా కప్పి ఆహ్వానించిన కంచర్ల.44 వ వార్డు డివిజన్ టిఆర్ఎస్ కార్పోరేటర్ అభ్యర్థిగా ఖరారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు సద్వినియోగించుకోవాలి :ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్ :** రాజేంద్రనగర్ నియోజకవర్గంలో పేదలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని నియోజకవర్గం శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ అన్నారు. మంగళవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేతుల మీదుగా నర్సా రెడ్డి కాలనీకి చెందిన సాజిద్ అలీకి రూ.60 వేల సీఎం సహాయ నిధి చెక్కును మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్‌తో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలకు ప్రభుత్వ నుంచి అందాల్సిన లబ్ధి చేకూరేలా చొరవ చూపుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ మహేందర్ గౌడ్, మస్తాన్ అలీ,నవాజ్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగ వైభవంగా మహా చండీయాగం లో అయ్యప్ప అభిషేకం,గణపతి పూజ



**తుర్కయంజాల్,జనవరి 28, ప్రభాత సూర్య:** ఆదిభట్ల సర్కిల్ పరిధి తొర్రూర్ డివిజన్ రాగన్నగూడ లో రేణుక రాజరాజేశ్వరి పీఠం మెళ్ళూరి నవీన్ శర్మ ఆధ్వర్యంలో సహస్ర చండి యాగంలో భాగంగా అయ్యప్ప స్వామి అభిషేకం, గణపతి పూజలు నిర్వహించారు. శ్రీ జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహా సంస్థాన పీఠాధిపరులు జగద్గురు శ్రీశ్రీశ్రీ మదభినవొద్దండ విద్యశంకరభారతి మహాస్వామి వారు విచ్చేసి ప్రవచనం ప్రవచనాలు తెలిపారు.ఇట్టి సహస్ర చండీయాగం వల్ల ప్రకృతి బాగుంటుంది అందుమూలాన యావత్ జగత్తు బాగుంటుందని అన్నారు.

# లోకేష్ కు, పవన్ కు ప్రమోషన్

ఏపీలో రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. కూటమి అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతోంది. మరో నెలలో రెండేళ్ల పాలన పూర్తవుతుంది. ఇప్పటివరకు సజావుగా పూర్తి చేసామన్న సంతృప్తి కూటమిలో ఉంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ప్రభుత్వంపై వ్యతిరేకత ప్రారంభమైందని చెబుతోంది. ఇటువంటి పరిస్థితుల్లో రాజకీయ నిర్ణయాల దిశగా కూటమి ముందుకు వెళు_న్నట్లు ప్రచారం నడుస్తోంది. మంత్రి నారా లోకేష్ ప్రమోషన్, పట్టాభిషేకం వంటి ప్రచారం సోషల్ మీడియాలో హల్చల్ చేస్తోంది. ఇటువంటి తరుణంలో పవన్ పాత్ర ఎలా ఉండబోతుంది అనేది చర్చ. ఒకవేళ లోకేష్ కు ప్రమోషన్ కల్పించాలంటే పవన్ నుంచి అభ్యంతరం రాదా? అనే చర్చ కూడా బలంగా సాగుతోంది.



అయితే ఏది ఏమైనా మూడు పార్టీలు కలిసి ముందుకెళ్లాలని బలంగా నిర్ణయించుకున్నాయి. అందుకే కూటమి అంతర్గత నిర్ణయాలు సైతం మూడు పార్టీల మధ్య జరగాలన్నది ఒక ప్రతిపాదనగా ఉన్నట్లు తెలుస్తోంది. 2027 ద్వితీయార్థంలో మంత్రి నారా లోకేష్ ప్రమోషన్ ఉంటుందన్న చర్చ నడుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవితో పాటు డిప్యూటీ సీఎం హోదా కల్పిస్తారని టాక్ నడుస్తోంది. కానీ ఇప్పటికే పార్టీ పై పూర్తిస్థాయిలో పట్టు సాధించారు లోకేష్. ఆపై తన మంత్రి పదవి విషయంలో సైతం సక్సెస్ అయ్యారు. పెట్టుబడుల సాధన, పరిశ్రమల ఏర్పాటు వంటి విషయంలో విజయం సాధించారు. తనను తాను ప్రూవ్ చేసుకున్నారు. అదే సమయంలో బిజెపి అగ్ర నేతల ఆశీస్సులు కూడా అందుకున్నారు. వారి అభిమానాన్ని చూరగొన్నారు. అయితే ఏకంగా లోకేష్ కు ముఖ్యమంత్రి పదవి కట్ట పెడతారన్న ప్రచారం నడుస్తోంది. అయితే అంతటి సాహసానికి దిగుతారా అనేది చర్చ. ఎందుకంటే అమరావతి రాజధానిని ప్రాధాన్యత ప్రాజెక్టుగా తీసుకున్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులు చేపడుతున్నారు. ప్రపంచ దిగ్గజ సంస్థల ఏర్పాటు జరుగుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో అధికార మార్పిడి జరిపితే దాని ప్రభావం తప్పకుండా ఉంటుంది. అందుకే ఇందులో ఎంత మాత్రం నిజం లేదని తెలుస్తోంది. రాష్ట్రంలో లోకేష్ ప్రమోషన్, పవన్ కళ్యాణ్ కు ప్రత్యామ్నాయ అవకాశాలు జరగాలంటే 2029 ఎన్నికల తరువాతే. ప్రస్తుతం పవన్ కళ్యాణ్ ఏపీలో మంత్రిగా ఉన్నారు. ఆపై డిప్యూటీ సీఎం హోదాలో కొనసాగుతున్నారు. మరోవైపు సనాతన ధర్మం అంటూ జాతీయ స్థాయిలో సైతం ప్రభావం చూపుతున్నారు. తరచూ వివిధ రాష్ట్రాలను సందర్శిస్తున్నారు. ఈ క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు జాతీయ స్థాయిలో సైతం వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా దక్షిణ భారత దేశంలో పవన్ కళ్యాణ్ ద్వారా రాజకీయం చేయాలని చూస్తోంది భారతీయ జనతా పార్టీ. ఈ పరిస్థితులు చూస్తుంటే 2029 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ ఎంపీగా పోటీ చేసి కేంద్ర రాజకీయాల్లోకి వెళ్లడం ఖాయమని తెలుస్తోంది. కేంద్ర క్యాబినెట్ లో కీలక బాధ్యతలు కట్టబెట్టి జాతీయస్థాయి రాజకీయాల కోసం పవన్ కళ్యాణ్ ను వాడుకుంటారు అన్న చర్చ జోరుగా సాగుతోంది. 2029 సార్వత్రిక ఎన్నికలతోపార్టీ ఏపీ అసెంబ్లీకి ఎన్నికలు జరుగుతాయి. మూడు పార్టీలు ఉమ్మడిగా ముందుకు వెళ్తాయి. పవన్ కళ్యాణ్ ఎంపీగా పోటీ చేస్తారు. లోకేష్ తిరిగి అసెంబ్లీకి పోటీ చేస్తారు. కూటమి తప్పకుండా అధికారంలోకి వస్తుందన్న నమ్మకం వారిలో ఉంది. అప్పుడు కూడా చంద్రబాబు మరోసారి ముఖ్యమంత్రి పదవి చేపట్టడం ఖాయం. కేంద్రంలో పవన్ కళ్యాణ్ తిరుగులేని శక్తిగా ఉంటారు. ఏపీలో కూటమికి రక్షణ కవచంగా నిలుస్తారు. అటువంటి సమయంలో చంద్రబాబు వయసు దృష్ట్యా సీఎం పదవి నుంచి తప్పుకుంటే లోకేష్ కు పట్టాభిషేకం చేయడం ఖాయం. కేంద్ర పెద్దల భరోసాతో, పవన్ కళ్యాణ్ సమ్మతితో ఇది జరిగే అవకాశం ఉంది. అంటే రాష్ట్రంలో పదవుల మార్పు అనేది 2029 ఎన్నికల్లో విజయాలను అనుసరించి ఉంటుంది. అంతవరకు ఎటువంటి మార్పు ఉండదు అన్నది విశ్లేషకుల మాట. చూడాలి మరి ఏం జరుగుతుందో.

# జీహెచ్ఎంసీ పరిధిలో కొత్త సేవలు

ఆధార్ కార్డు పొందాలన్నా లేదా ఆధార్‌లో డేట్ ఆఫ్ బర్త్ అప్డేట్ చేసుకోవాలన్నా జనన ధృవీకరణ పత్రం అనేది తప్పనిసరిగా అవసరం. ఇక పాస్‌పోర్ట్ పొందాలన్నా లేదా ఇతర ప్రభుత్వ సేవలకు జనన ధృవీకరణ పత్రం అనేది ఉపయోగపడుతుంది. డేట్ ఆఫ్ బర్త్ లేదా డెత్ సర్టిఫికేట్ పొందాలంటే ఇప్పటివరకు కఠిన నిబంధనలు అమల్లో ఉండేవి. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. అధికారులు పరిశీలన చేపట్టి డేట్ ఆఫ్ బర్త్ లేదా డెత్ సర్టిఫికేట్ జారీ చేయడానికి చాలా రోజుల సమయం పట్టేంది. ఇప్పుడు ఈ సర్టిఫికేట్ల జారీ మరింత వేగవంతం కానుంది. ప్రజలు సులవుగా వీటిని పొందేలా కొత్త సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ను తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చింది. తొలుత జీహెచ్ఎంసీ పరిధిలో దీనిని తీసుకొచ్చారు. నగరవాసులు డేట్ ఆఫ్ బర్త్, డెత్ సర్టిఫికేట్లు సులభంగా పొందేలా జీహెచ్ఎంసీ కొత్త అప్లికేషన్ తీసుకొచ్చింది. సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సహాయంతో నూతన సాఫ్ట్‌వేర్‌ను ప్రవేశపెట్టింది. తాజాగా ఈ అప్లికేషన్‌ను జీహెచ్ఎంసీ పరిధిలో లాంచ్ చేశారు. ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా నగరంలోని అన్ని ఆస్పత్రులు, నర్సింగ్ హోమ్‌లను అనుసంధానం చేశారు. దీంతో ఏదైనా ప్రాంతంలో జననం లేదా మరణం జరిగినా వెంటనే సంబంధిత వార్డు పరిధిలో ఆటోమేటిక్‌గా నమోదు అవుతుంది. జననం లేదా మరణం జరిగిన 21 రోజుల్లో ఆస్పత్రులు లేదా కుటుంబసభ్యులు వివరాలను నమోదు చేయాలి. గతంలో ఆస్పత్రుల నుంచి నేరుగా అధికారులు సమాచారం అడగడం వల్ల ప్రక్రియ ఆలస్యమయ్యేది. కానీ ఈ సాఫ్ట్‌వేర్ ద్వారా ఆటోమేటిక్‌గా వివరాలను నమోదయ్యే ప్రక్రియ ప్రవేశపెట్టారు. ఈ కొత్త అప్లికేషన్ ద్వారా వివరాలు వెంటనే నమోదు కావడం వల్ల వెరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తవుతుంది. దీంతో మీ సేవా కేంద్రాల ద్వారా ప్రజలు సులవుగా డేట్ ఆఫ్ బర్త్ లేదా డెత్ సర్టిఫికేట్లను పొందవచ్చన్నమాట. ఇక పేరు, అడ్రస్ మార్పులు కూడా ఈ సాఫ్ట్‌వేర్ వల్ల సులభతరం కానున్నాయి. హైదరాబాద్ ప్రజలందరూ ఈ సేవలను ఉపయోగించుకోవాలని అధికారులు చెబుతున్నారు. ఇటీవల జీహెచ్ఎంసీ పరిధిలోకి కొత్తగా 20 మున్సిపాలిటీలు వచ్చాయి. దీంతో వార్డు సంఖ్య కూడా పెరిగింది. గతంలో 150 వార్డులు ఉండగా.. ఇప్పుడు 300కి పెరిగాయి. దీంతో పాత విధానం ద్వారా సర్టిఫికేట్లను జారీ చేయడం కష్టతరంగా మారింది. దీంతో ప్రభుత్వం కొత్త సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చిందని చెప్పవచ్చు.

# నేడు భీష్మ ఏకాదశి

**మాఘ మాసంలో శుక్ల పక్షంలో వచ్చే ఏకాదశినే జయ ఏకాదశి అని పిలుస్తారు. గురువారం నాడు భీష్మ ఏకాదశి. ఇదే రోజున రవి యోగం కూడా ఏర్పడుతోంది. ఈశుభ దినాన గంగానదిలో స్నానం చేయడం శుభప్రదంగా భావిస్తారు. అంతేకాకుండా రోజంతా ఉపవాసం ఉండి శ్రీహరిని పూజించడం వల్ల మేలు జరుగుతుంది. ఏకాదశి వ్రతాన్ని ఆచరించడం వల్ల కష్టాలు, చింతలన్నీ తీరిపోతాయి.**



## విష్ణు సహస్రనామాలు బోధించిన శుభదినం

భీష్మ ఏకాదశి లేదా జయ ఏకాదశి అనేది హిందు సంప్రదాయంలో అత్యంత విశిష్టమైన ఏకాదశి తిథి. అంపశయ్యపై ఉన్న భీష్ముడు ఈరోజున కృష్ణుడుని స్తుతించి మోక్షం పొందడం వల్ల దీనికి భీష్మ ఏకాదశి అని పేరు. భీష్మపితామహుడు ఇదే రోజున పాండవులకు చేసిన మహోపదేశం శ్రీ విష్ణు సహస్ర నామం. కాబట్టి ఈ భీష్మ ఏకాదశి తిథి రోజే శ్రీ విష్ణు సహస్రనామం జయంతిని కూడా జరుపుకుంటారు. అంపశయ్యపై ఉన్న భీష్మ పితామహుడు ఈ ఏకాదశి రోజున పాండవులకు శ్రీ విష్ణు సహస్రనామం అందించాడని పురాణ ప్రతీతి. అలాగే భీష్మ పితామహుడు ఉత్తరాయణ పుణ్యకాలంలో తన ప్రాణాలను వదిలి మోక్షం పొందిన రోజు కాబట్టి దీనిని భీష్మ ఏకాదశి అంటారు. ఇది ఉత్తరాయణ పుణ్యకాలంలో వస్తుంది. దీనిని అత్యంత పవిత్రమైన రోజుగా భావిస్తారు. ఈ రోజునే ఏకాదశి వ్రతం ఆచరించడం, శ్రీమహావిష్ణువు, లక్ష్మీదేవిని పూజించడం చేయాలి. భారత సంగ్రామం పూర్తి అయిన తర్వాత భీష్మపితామహుడు అంపశయ్యపైనే ఉండి పొయ్యాడు. ఎక్కడి వాళ్ళు వారి వారి రాజ్యాలకు వెళ్ళి పోయారు. సుమారు నెల రోజులు గడిచాయి, పాండవులు శ్రీకృష్ణుడు సల్లాపాలు ఆడుకొనే ఒక సమయంలో ఒక నాడు హటాత్తుగా శ్రీకృష్ణుడు పాండవులతో మాట్లాడుతూ ఆగిపోయాడు. పాండవులకు గాబరా వేసింది. ఏమైంది అని శ్రీకృష్ణుడిని అడిగారు. శ్రీకృష్ణుడు వారికి సమాధానం చెబుతూ 'మాంధ్యాతి భగవాన్ భీష్మః తపోమే తద్గతం మనః' కురుక్షేత్రంలో అంపశయ్యపై పవళించి ఉన్న భీష్మపితామహుడు నన్ను స్మరించు కుంటున్నాడు. అందుకే నామనస్సు అక్కడికి వెళ్ళి పోయింది. 'హే పాండవులారా! బయలుదేరండి, భీష్ముడి దగ్గరికి. ఎందుకంటే భీష్ముడు ఆస్తికాగ్రేసరుడు, ధర్మాలను అవపోశణం పట్టినవాడు. శాస్త్రాలను పూర్తిగా ఆకలింపు చేసిన మహనీయుడు. మానవాళి తరించడానికి కావల్సిన మార్గాలను స్పష్టంగా తెలిసిన మహనీయుడు. సులభంగా జీవకోటిని తరింపజేయడం ఎట్లానో అవగతం చేసుకొన్న మహనీయుడు. ధర్మ విషయంలో ఏ సంశయాలు ఉన్నా ప్రామాణికంగా తీర్చగలిగిన ఏకైక మహానుభావుడు. ఆయన దేహం నుండి నిష్క్రమించే సమయం ఆసన్నమవుతుంది. ఆయన అస్తమిస్తే లోకంలో ధర్మ సంశయాలని తీర్చే వ్యక్తులు ఎవ్వరూ ఉండరు. అందుకే సూక్ష్మ విషయాలను తెలుసుకుందురు రండి' అని భీష్మ పితామహుడి వద్దకు తీసుకు వచ్చాడు. భీష్ముడు సుమారు నెలన్నర నుండి అంపశయ్యపైనే ఉన్నాడు. స్వచ్ఛంద మరణం తెచ్చుకోగలడు, కాని ఆయన ఇన్ని బాధలు భరిస్తూ ఉండిపొయ్యాడు. ఉత్తరాయణం వరకు ఉండాలి అని అనుకున్నాడు. ఒక ఏకాదశి నాడు దేహం నుండి నిష్క్రమించాలని భగవంతుడిని తలచుకుంటున్నాడు. మనస్సులో శ్రీకృష్ణుడిని సాక్షాత్కరించు కోగలిగేవాడు ఆయన. తన హృదయ మందిరంలోనే శ్రీకృష్ణుడితో మాట్లాడగలిగే వాడు ఆయన. భీష్ముడు తనకి 'మాతా పితా భ్రాతా నివాసః శరణం సుహ్రుత్ గతిః గమ్యం సర్వం నారాయణః' అని అనుకున్న మహనీయుడు. ఆయనకు సర్వం శ్రీకృష్ణుడే అని విశ్వసించేవాడు. అందుకు ఆయన ఏనాడు మరణించినా భగవంతుడి సాయిజ్యం కలగక మానదు. చేసిన ప్రతి దోషం శరీరం పైనే రాసి ఉంటుందట! అది తొలగితే తప్ప సద్గతి ఏర్పడదట. ఏ దోషం చేసాడాయన ? ద్రౌపతికి సభామధ్యంలో అవమానం జరుగుతుంటే ఏం చేయలేక పోయాడు. భగవత్ భక్తురాలికి అవమానం జరుగుతుంటే చూస్తు కూర్చుండి పోయాడు. ద్రౌపతికి శ్రీకృష్ణుడంటే అత్యంత ప్రేమ. తన గురువు వసిష్ఠులవారు చెప్పారట 'మహత్యాపది సంప్రాప్తే స్మర్తవ్యః భగవాన్ హరిః' హే ద్రౌపతి! ఇతరులు ఎవ్వరు తొలగించని ఆపద వచ్చినప్పుడు శ్రీహరిని స్మరించుకో అని. భీష్మ పితామహుడు ఆనాడు ధర్మరాజుకు తలెత్తిన సందేహాలను తీరుస్తుంటే, ప్రక్కనే ఉన్న ద్రౌపతి నవ్వుతూ 'తాతా! ఆనాడు నాకు అవమానం జరుగుంటే ఏమైయ్యాయి ధర్మాలు' అని అడిగిందట. అందుకు భీష్ముడు 'అవును ద్రౌపతి! నా దేహం దుర్యోదనుడి ఉప్పు తిన్నది, నా ఆధీనంలో లేదు. నాకు తెలుసు నీకు అవమానం జరుగుతుందని, కానీ నా దేహం నా మాట వినలేదు. అంతటి ఘోర పాపం చేసాను కనక, ఆ పాప ప్రక్షాళన కోసం ఇన్నాల్లూ అంపశయ్యపై పడి ఉన్నాను'అని చెప్పాడు. శ్రీకృష్ణుడు వరం ఇచ్చి, భీష్ముడి ద్వారా ధర్మ సారాన్ని పాండవులకు ఉపదేశం చేయించాడు. భగవద్గీత శ్రీకృష్ణుడు నేరుగా చెప్పాడు, శ్రీవిష్ణు సహస్రనామాల్ని భీష్ముడి ద్వారా చెప్పించాడు. అందుకే శ్రీవిష్ణు సహస్రనామాల వల్ల సులభంగా తరించ వీలు ఉంది. ముఖ్యంగా విష్ణు సహస్ర నామ జపం, ధ్యానం వల్ల భయం తొలగుతుంది, శుభం కలుగుతుంది.

# రోజుకో మలుపు తిరుగుతున్న స్వామిజీ, యోగి వివాదం

ఉత్తర్ ప్రదేశ్‌లో శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద, సీఎం యోగి ఆదిత్యనాథ్ మధ్య వివాదం ముదురుతోంది. మౌని అమావాస్య రోజున ప్రయాగ్‌రాజ్ మాఘ మేళాకు వచ్చిన స్వామీజీని అధికారులు అడ్డుకోవడం, పవిత్ర స్నానం చేయలేకపోవడం ఘర్షణకు దారితీసింది. సీఎం వ్యాఖ్యలకు స్వామీజీ కౌంటర్ ఇవ్వగా, యూజీసీ నిబంధనలపై కూడా స్వామీజీ స్పందించారు. ఈ నేపథ్యంలో, సీఎం యోగి, ప్రధానికి మద్దతుగా ఒక అధికారి రాజీనామా చేయడం ఈ వివాదం మరో మలుపు తిరిగింది. ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్, శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద సరస్వతికి మధ్య జరుగుతున్న వివాదం రోజు రోజుకూ తీవ్రమవుతోంది. తాజాగా, అయోధ్యకు చెందిన ఒక సీనియర్ అధికారి.. సీఎం యోగి, ప్రధానమంత్రి, రాజ్యాంగానికి మద్దతుగా తాను రాజీనామా చేస్తున్నానని చెబుతూ తన పదవికి రాజీనామా మాట్లాడుతున్నారు. ఇది ఎంతవరకు సమంజసం? ముఖ్యమంత్రి తన రాష్ట్ర శ్రేయస్సు గురించి చర్చించాలి. మతానికి సంబంధించిన విషయాన్ని మత పెద్దలకే వదిలివేయాలి' అని ఆయన అన్నారు. అలాగే, ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థుల నుంచి వచ్చే ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక కమిటీలు, హెల్ప్‌లైన్‌లు, పర్యవేక్షణ బృందాలు ఏర్పాటుకు యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నోటిఫై చేసిన కొత్త నిబంధనల వివాదం జోలికి కూడా శంకరాచార్య వెళ్లారు. ప్రభుత్వ నిబంధనలను జనరల్ కేటగిరీ విద్యార్థులు, పలువురు రాజకీయ నాయకులు తీవ్రంగా విమర్శిస్తున్నారు. దీనిపై స్వామీజీ మాట్లాడుతూ'ఏ కులం కూడా సహజంగా అన్యాయం చేయదు.. అన్యాయంగా వ్యవహరించేది వ్యక్తులే. ప్రతి కులంలో మంచి, చెడు రెండు రకాల వ్యక్తులు ఉంటారు. ఒక వ్యక్తి అన్యాయం చేయవచ్చు, కానీ మొత్తంగా ఏ కులాన్ని న్యాయంగా లేదా అన్యాయంగా ముద్ర వేయకూడదు.

చేశారు. ప్రయాగ్‌రాజ్ మాఘ మేళాకు తన అనుచరులతో త్రివేణి సంగమానికి వచ్చిన స్వామి అవిముక్తేశ్వరానందను అధికారులు అడ్డుకుని, రథం దిగి నడుచుకుంటూ వెళ్లాలని అభ్యంతరం చెప్పిన సంగతి తెలిసిందే. ఇది చిలికి చిలికి గాలివానలా మారినట్టు పోలీసులు సాధువుల మధ్య తోపులాటకు దారితీసింది. ఆ సందర్భంగా రథాన్ని సంగమానికి దూరంగా తీసుకెళ్లడంతో శంకరాచార్య పవిత్ర స్నానం చేయలేకపోయారుదీనిని తనకు జరిగిన అవమానంగా పేర్కొంటూ.. స్వామీజీ అక్కడే తన శిష్యులు, అనుచరులతో కలిసి నిరసనకు దిగారు. ఇది శంకరాచార్య, సీఎం యోగి ఆదిత్యనాథ్‌కు మధ్య తీవ్ర వాగ్వాదానికి దారితీసింది. శంకరాచార్య పేరు ప్రస్తావించకుండానే రామాయణంలో హనుమంతుడిని మోసం చేయడానికి సాధువు వేషం వేసుకున్న 'కాలనేమి' అనే రాక్షసుడిని ఉద్దేశిస్తూ అలాంటి వారి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. దీనికి కౌంటర్ ఇచ్చిన శంకరాచార్య.. యోగి ప్రస్తుతం రాజకీయ నాయకుడని, తనలాంటి సాధువుల మాదిరిగా మతపరమైన అంశాలకు జోలికి రావద్దని హెచ్చరించారు"రాజకీయ నాయకుడు అయిన ముఖ్యమంత్రి విద్య, ఆరోగ్యం, శాంతిభద్రతలు లేదా రాష్ట్ర శ్రేయస్సు గురించి మాట్లాడటం లేదు. ఆయన కాలనేమి గురించి, మతం, నాస్తికత్వం గురించి ఒక కులాన్ని మరొక కులానికి వ్యతిరేకంగా నిలబెట్టడం ద్వారా, మీరు తప్పుదారిలో వెళ్తున్నారు.. ఇది హిందూ మతానికి చాలా హాని కలిగించవచ్చు. కాబట్టి, ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి' అని ఆయన డిమాండ్ చేశారు. ఈ క్రమంలో మంగళవారం రాజీనామా చేసిన అయోధ్య డిప్యూటీ జీఎస్టీ కమిషనర్ ప్రశాంత్ కుమార్ సింగ్.. ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ , ప్రధాని మోదీ, ఇతరులకు జరిగిన అవమానాన్ని తాను సహించలేనని ఆయన పేర్కొన్నారు. 'ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, ప్రధానమంత్రికి, హోంమంత్రికి, రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి మద్దతుగా, ప్రభుత్వ ఉద్యోగుల నిబంధనలకు అనుగుణంగా నేను రాజీనామా చేశాను. సమాజాన్ని విభజించే లక్ష్యంతో అవిముక్తేశ్వరానంద చేసిన అడ్డగోలు వ్యాఖ్యలు నాకు బాధ కలిగించాయి' అని సింగ్ అన్నారు. ముఖ్యమంత్రిపై వ్యక్తిగత వ్యాఖ్యలు చేశారని మండిపడ్డారు. 'ఈ ప్రభుత్వానికి నేను రుణపడి ఉన్నాను.. రోబోలా కేవలం జీతం తీసుకోవడం నా విధి కాదు. యోగి ఆదిత్యనాథ్ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ముఖ్యమంత్రి, ఈ అవమానాన్ని నేను సహించలేను' అని జీఎస్టీ డిప్యూటీ కమిషనర్ వ్యాఖ్యానించారు. యూజీసీ అంశంపై రాజకీయాలు చేయడం తనను బాధించిందని, రాజీనామా ఆమోదం తర్వాత సామాజిక సేవను మొదలుపెడతానని తెలిపారు.

# కాంట్రావర్సీకి కేరాఫ్ అడ్రస్ గా మారుతున్న చిన్మయి...

సినిమా ఇండస్ట్రీలో మన పని మనం చేసుకుంటూ ముందుకు సాగితే అందరికి మంచిది. అలా కాదని ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడుతూ మనకు అవసరం ఉన్నా లేకపోయినా ఇతరుల విషయాల్లో జోక్యం చేసుకొని వాళ్ళు చేసే కామెంట్స్ కి రియాక్ట్ అవ్వడం వల్ల ప్రేక్షకుల దృష్టిలో బ్యాడ్ నేమ్ ని మూట కట్టుకొనే అవకాశం ఉంది. ఇండస్ట్రీ లో ఎలాంటి కాంట్రవర్సీ లేనివారికే అవకాశాలు వస్తాయి. ఇక సింగర్ చిన్మయి విషయానికి వస్తే సినిమా ఇండస్ట్రీ గురించి గాని, లేడీస్ కి సంబంధించిన విషయాల్లో గాని ఆమె చాలా తొందరగా రియాక్ట్ అవుతుంది. ఇక రీసెంట్ గా శివాజీ హీరోయిన్స్ డ్రస్సుల గురించి మాట్లాడినప్పుడు ఆమె పలు రకాల కామెంట్లు చేసింది. ఆమె మీద పలు విమర్శలు రావడంతో కామ్ అయిపోయింది. ప్రస్తుతం చిరంజీవి సైతం రీసెంట్ గా ఒక ఈవెంట్లో ఇండస్ట్రీ అందరిని ఆదరిస్తుంది. ఓన్ టాలెంట్ ని ప్రదర్శిస్తూ ముందుకు సాగాలి, కాస్టింగ్ కౌచ్ లు ఉండవు. మనం మన లక్ష్యం మీద ఫోకస్ పెట్టి ముందుకు సాగితే మనల్ని ఎవరూ ఆపలేరు అంటూ ఆయన కామెంట్స్ చేశారు. దానికి చిన్మయి కౌంటర్ ఇస్తూ ఇండస్ట్రీలో చాలామంది కాస్టింగ్ కౌచ్ ను ఎదుర్కొంటున్నారు. ప్రతి ఒక్క అమ్మాయికి అవకాశం రావాలంటే కాస్టింగ్ కౌచ్ పేరుతో చాలా రకాలుగా వాళ్లను వేధిస్తున్నారు అంటూ ఆమె కౌంటర్ అయితే ఇచ్చింది. దీని మీద నెటిజన్లు సైతం విమర్శలు చేస్తున్నారు. చిరంజీవి మాట్లాడింది ఏమిటి నువ్వు చెప్పిన సమాధానం ఏంటి నీ సంకల్పం గట్టిదైతే నువ్వు టాప్ లెవెల్ కి వెళ్ళిపోతావు. అంటూ చిరంజీవి చెబితే నువ్వు మాత్రం ఎంత టాలెంట్ ఉన్నా కాస్టింగ్ కౌచ్ లు ఎదుర్కోక తప్పదు అంటూ మాట్లాడడం సరైనది కాదు .



# విజయ్ -జననాయకుడుకి దెబ్బ మీద దెబ్బ..

నటుడు విజయ్ 'జన నాయకుడు' సినిమా చిక్కుల్లో పడింది. సెన్సార్ బోర్డు కేసు వేయడంతో సినిమాను రిలీజ్ చేయలేక టీమ్ ఇబ్బంది పడుతోంది. సినిమాలోని కొన్ని సీన్లు, డైలాగ్‌లు ప్రభుత్వానికి వ్యతిరేకంగా, రాజకీయ నాయకులకు వ్యతిరేకంగా ఉండటంతో సెన్సార్ బోర్డ్ అభ్యంతరం తెలిపింది. ఇది కాస్త కోర్ట్ కి చేరింది. దీంతో సంక్రాంతికి జనవరి 9న రిలీజ్ కావాల్సిన ఈ మూవీ వాయిదా పడింది. ఇప్పటికీ సెన్సార్ క్లీయర్ కాలేదు. బట్టి ఓటీటీ రిలీజ్ డేట్ ఫిక్స్ చేస్తారు. ఈ సినిమా ఓటీటీ హక్కులను అమెజాన్ ప్రైమ్ రూ. 120 కోట్లకు కొనుగోలు చేసింది. తిరిగి డబ్బులు ఇవ్వాలని, రైట్స్ ప్రైజ్ తగ్గించాలనే ఒత్తిడి పెరిగిందట. మరోవైపు, సినిమా పంపిణీ హక్కులు కొన్న డిస్ట్రిబ్యూటర్లు కూడా తీవ్ర ఒత్తిడిలో ఉన్నారు. అప్పులు చేసి హక్కులు కొనడంతో, ఈ ఆలస్యం వారికి రుణ భారాన్ని పెంచుతోంది. థియేటర్లు కేటాయించిన యజమానులు కూడా నష్టపోయారు. దీంతో వారంతా

దీంతో ఈ సినిమా ఎప్పుడు రిలీజ్ అవుతుందో క్లారిటీ లేదు. నిన్న హైకోర్టులో ఈ కేసు మళ్లీ విచారణకు వచ్చింది. ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి, తీర్పు తేదీ చెప్పకుండా కేసును వాయిదా వేశారు. ఒకవేళ తీర్పు సినిమాకు అనుకూలంగా వస్తే, సెన్సార్ బోర్డు సుప్రీంకోర్టుకు వెళ్లే అవకాశం ఉంది. సినిమా ఓటీటీ హక్కులు కొన్న అమెజాన్ ప్రైమ్, 'జననాయగన్' టీమ్‌పై కేసు పెట్టే ప్రమాదం ఉంది. సినిమా రిలీజ్ డేట్‌ను నిర్మాతపై ఒత్తిడి తెస్తున్నారట. తమ డబ్బులు వెనక్కి ఇవ్వాలనే డిమాండ్ వస్తుందట. ఇదిప్పుడు సినిమాకి పెద్ద దెబ్బగా మారుతుంది. ఇప్పటికే రిలీజ్ వాయిదా పడి నిర్మాతలు నష్టపోయారు. ఇప్పుడు బయ్యర్లు, ఓటీటీ సంస్థ నుంచి ఒత్తిడి పెరగడంతో అయోమయంలో నిర్మాత ఉన్నారు. ఇది ఆయనకు భారీగా నష్టాలను తీసుకురాబోతుందని టాక్. మరి ఈ వివాదం ఎప్పుడు సాల్వ్ అవుతుందో చూడాలి.



## ప్రధానమంత్రి అయ్యే సత్తా పవన్‌కు ఉంది: నిధి అగర్వాల్

హీరోయిన్ నిధి అగర్వాల్ పవన్ కళ్యాణ్ ను ఎంతో పొగిడేసింది. రాజకీయ నాయకుడిగా, నటుడిగా ఆయనకు ఎంతో సత్తా ఉందని చెప్పింది. ఏదో ఒకసారి పవన్ కళ్యాణ్ ప్రధానమంత్రి అయ్యే అవకాశాలు ఉన్నాయని కూడా చెబుతోంది. హీరోయిన్ నిధి అగర్వాల్ పవన్ కళ్యాణ్ పై చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తాజాగా ఒక పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో నిధి అగర్వాల్ పాల్గొంది. ఆమె రాజకీయ నాయకుడిగా, నటుడిగా పవన్ కళ్యాణ్ గురించి చెబుతూ ఎన్నో ప్రశంసలు కురిపించింది. ముఖ్యంగా ఆయన రాజకీయ నాయకత్వంపై నిధి అగర్వాల్ చేసిన కామెంట్లు ఇప్పుడు వైరల్ గా మారాయి. నిధి అగర్వాల్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ కు మన దేశానికి ప్రధాన మంత్రి అయ్యే సామర్థ్యం ఉందని చెప్పింది. దీనితో పీకే అభిమానులంతా ఆనందంతో పొంగిపోతున్నారు. పాడ్‌కాస్ట్ లో మాట్లాడిన నిధి అగర్వాల్ రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత కూడా పవన్ కళ్యాణ్ తన సిద్ధాంతాలను ఏమాత్రం వదలకుండా నిలబడ్డారని చెప్పుకొచ్చింది. ప్రజల కోసం పోరాడే తత్వం, తన అభిప్రాయాలను భయపడకుండా బయటికి చెప్పే ధైర్యం పవన్ కళ్యాణ్ ను ప్రత్యేకంగా నిలబడతాయని వివరించింది. ఇలాంటి నాయకత్వ లక్షణాలున్న వ్యక్తి దేశానికి పెద్ద స్థాయిలో సేవ చేసే సత్తా కలిగి ఉంటాడని, భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ మరింత ఉన్నత స్థాయికి చేరుకునే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడింది. ముఖ్యంగా దేశానికి ప్రధానమంత్రి అయ్యే సత్తా ఆయనకుందని పరోక్షంగా చెప్పుకొచ్చింది. నిధి అగర్వాల్.. పవన్ కళ్యాణ్ కలిసి హరిహర వీరమల్లు సినిమాలో కలిసిన నటించారు. షూటింగ్ సమయంలో పవన్ కళ్యాణ్ ఎంతో సింపుల్ గా ఉండే వారని, అందరినీ ఆత్మీయంగా పలకరించే వారని చెప్పింది. ప్రతి ఒక్కరినీ గౌరవించే లక్షణం ఆయనకు ఉందని, అదే తనకు నచ్చిందని తెలిపింది. ఆయనకు చాలా క్రమశిక్షణ ఎక్కువని, ఒక నాయకుడికి కావలసినది అదేనని వివరించింది. నటుడిగా మాత్రమే కాదు ఒక వ్యక్తిగా కూడా పవన్ కళ్యాణ్ నుంచి తన ఎన్నో విషయాలు నేర్చుకున్నట్టు నిధి అగర్వాల్ తెలిపింది.

# జూనియర్ ఎన్టీఆర్ కు అనారోగ్యం.. డ్రాగన్ షూటింగ్‌కు బ్రేక్, ఆందోళనలో అభిమానులు, నిజమెంత?



పాన్ ఇండియా హీరోగా మారిన జూనియర్ ఎన్టీఆర్.. ఆతరువాత దేవర వంటి హిట్ ను కూడా అందుకున్నాడు. యంగ్ టైగర్ ఎన్టీఆర్ నటిస్తున్న తాజా చిత్రం డ్రాగన్.. ఈమూవీపై భారీ అంచనాలు రోజు రోజుకి పెరుగుతున్నాయి. కెజియఫ్, సలార్ సినిమాతో భారీ సక్సెస్ లు చూసిన .. కన్నడ స్టార్ దర్శకుడు ప్రశాంత్ నీల్ ఈ సినిమాను డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ మూవీని ఆయన హాలీవుడ్ రేంజ్ లో రూపొందిస్తున్నాడు. వీరిద్దరి కాంబినేషన్ కారణంగా సినిమా ప్రారంభం నుంచే విపరీతమైన హైప్ ఏర్పడింది. ఈ సినిమాకు సంబంధించిన చిన్న అప్డేట్ వచ్చినా క్షణాల్లో వైరల్ అవుతోంది. డ్రాగన్ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి చాలా కాలం అవుతోంది. షూటింగ్ చాలా వరకూ కంప్లీట్ అయ్యింది. అయినా సరే ఈసినిమా నుంచి అభిమానులు సంతృప్తి పడేలా అప్ డేట్ మాత్రం ఇవ్వలేకపోయాడు దర్శకుడు ప్రశాంత్ నీల్. దాంతో ప్రశాంత్ పై ఎన్టీఆర్ అభిమానులు కాస్త కోపంగానే ఉన్నారు. అది గ్రహించిన టీమ్.. రీసెంట్ గా ఎన్టీఆర్ లుక్ రిలీజ్ చేయగా.. అది అభిమానులను విపరీతంగా ఆకట్టుకుని సోషల్ మీడియాను షేక్ చేసింది. డ్రాగన్ సినిమా రెగ్యులర్ షూటింగ్ గత ఏడాది జూన్ నెలలో స్టార్ట్ అయ్యింది. అప్పటి నుంచి నిరంతరంగా షూటింగ్ జరుగుతూ వస్తోంది. మధ్యలో ఎన్టీఆర్?కు చిన్న యాక్సిడెంట్ జరగడంతో కొద్ది రోజుల పాటు షూటింగ్ ఆపేశారు. తాజాగా మరోసారి ఎన్టీఆర్ హెల్త్ ఇష్యూ వల్లే ఈ సినిమా షూటింగ్?కు బ్రేక్ పడినట్లు సమాచారం. ఎన్టీఆర్ గత రెండు రోజులుగా స్వల్పంగా జలుబు, జ్వరంతో బాధపడుతున్నారట. వరుసగా షూటింగ్?లో పాల్గొనడం, ఎక్కువ శారీరక శ్రమ కారణంగా అలసట.. జ్వరం వచ్చినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఆయన కనీసం మూడు రోజుల పాటు పూర్తిగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా ఇచ్చినట్లు సమాచారం. ఈ విషయంపై ఎన్టీఆర్ టీమ్ కానీ, మూవీ టీమ్ కానీ స్పందించలేదు. ఇది ఒక రూమర్ గానే వైరల్ అవుతోంది. ఎన్టీఆర్ ప్రస్తుతం రెస్ట్ మోడ్?లోకి వెళ్లారని, డ్రాగన్ సినిమా షూటింగ్? కు బ్రేక్ పడినట్టు తెలుస్తోంది. ఈ సినిమా షూటింగ్ రామోజీ ఫిలిం సిటీలో వేసిన భారీ సెట్?లో జరుగుతోంది. గత వారం రోజులుగా దర్శకుడు ప్రశాంత్ నీల్ భారీ యాక్షన్ సీక్వెన్స్?ను తెరకెక్కిస్తున్నాడు. ప్రస్తుతం బ్రేక్ పడినా.. ఎన్టీఆర్ కోలుకున్న వెంటనే షూటింగ్ మళ్లీ ప్రారంభం కానున్నట్లు సమాచారం. ఇక ఈ సినిమాను ను 2026 జూన్ నెలలో ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నారు టీమ్. ఈ చిత్రంలో రుక్మిణి వసంత్ హీరోయిన్?గా నటిస్తుండగా.. అనిల్ కపూర్, టోవినో థామస్ కీలక పాత్రల్లో కనిపించనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. రవి బస్రూర్ సంగీతం అందిస్తున్న ఈసినిమాను భారీ బడ్జెట్ తో.. అంతర్జాతీయ స్థాయిలో రూపొందిస్తున్నారు.



# 'సినిమాలు వదిలేద్దామనుకున్నా..

టాలీవుడ్ నటుడు శ్రీకాంత్ తన సినీ కెరీర్‌లో ఎదుర్కున్న సవాళ్లు, చిరంజీవి ప్రభావం గురించి ఓ ఇంటర్వ్యూలో కీలక వ్యాఖ్యలు చేశాడు. చిరంజీవిని తొలిసారిగా తన తండ్రి ద్వారా కలిసినప్పుడు, చిరంజీవి తనను ఒక తమ్ముడిలా చూసుకున్నారని శ్రీకాంత్ గుర్తుచేసుకున్నాడు. తమ మధ్య ర్యాపో అప్పటినుంచి పెరుగుతూ వచ్చిందన్నారు. శ్రీకాంత్ కెరీర్‌లో ఒకానొక సమయంలో వరుసగా ఏడెనిమిది సినిమాలు ఫ్లాప్‌లు, యావరేజ్‌లు పడ్డాయి. అప్పటివరకు సక్సెస్‌లను మాత్రమే చూసిన తాను, హఠాత్తుగా ఎదురైన ఈ డౌన్‌ఫాల్‌తో మానసికంగా కృంగిపోయానని, ఇండస్ట్రీని వదిలి వెళ్లిపోవాలని కూడా ఆలోచించానని శ్రీకాంత్ చెప్పాడు. మూడు నెలల పాటు చిరంజీవిని కలవడం మానేశాను. అప్పుడు చిరంజీవి.. శ్రీకాంత్‌కు కబురు పంపి, అన్నపూర్ణ స్టూడియోస్‌కు రప్పించారట. అక్కడ చిరంజీవి.. శ్రీకాంత్‌ను గంటపాటు మాట్లాడమని చెప్పి, తన సమస్య ఏమిటో తెలుసుకున్నారు. ఆ రోజు చిరంజీవి ఇచ్చిన మెసేజ్ శ్రీకాంత్ జీవిత దృక్పథాన్ని పూర్తిగా మార్చివేసిందట. సక్సెస్, ఫెయిల్యూర్ అనేవి జీవితంలో సహజమని, వాటిని ఒకే విధంగా స్వీకరించాలని చిరంజీవి బోధించారట. ఒక విజయం వస్తే పొంగిపోకుండా, అపజయం వస్తే కృంగిపోకుండా ఉండాలని ఆయన సలహా ఇచ్చారట. జీవితం ఎప్పుడూ ఒకే రకంగా ఉండదని, ఎత్తుపల్లాలు ఉంటాయని, వాటిని అలవాటు చేసుకోవాలని చిరంజీవి వివరించారట. ఈ మాటలు కేవలం సినిమా కెరీర్‌కు మాత్రమే కాకుండా, సాధారణ జీవితానికి కూడా వర్తించే అమూల్యమైన పాఠమని శ్రీకాంత్ అన్నాడు. ఆ రోజు నుంచి తనలో డిప్రెషన్, నిరాశ లాంటివి పోయాయని, జీవితాన్ని హ్యాపీగా గడపడమే తన లక్ష్యమని శ్రీకాంత్ తెలిపాడు. ఎన్టీఆర్, కృష్ణ లాంటి లెజెండ్స్ గురించి ప్రస్తావిస్తూ జీవితంలో సంతృప్తి పొందడం ముఖ్యమని పేర్కొన్నాడు.

# మోక్షజ్ఞ ఎంట్రీపై బాలయ్య సంచలన నిర్ణయం..



నందమూరి అభిమానులు మోక్షజ్ఞ ఎంట్రీ కోసం ఎప్పటి నుంచో ఎదురు చూస్తున్నారు. కానీ ఎప్పటికప్పుడు వారికి నిరాశే ఎదురౌతుంది. ఒక సినిమా స్టార్ట్ అయ్యి క్యాన్సిల్ అయ్యింది.. ఇక ఈసారి తనయుడి ఎంట్రీ విషయంలో బాలయ్య సంచలన నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. నందమూరి కుటుంబ వారసుడిగా, నటసింహం నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ ఎంట్రీపై చాలా కాలంగా టాలీవుడ్ లో చర్చ జరుగుతోంది. అభిమానులు చాలా కాలంగా మోక్షజ్ఞ ఎంట్రీ గురించి ఎదురుచూస్తున్నారు. ఎట్టకేలకు రీసెంట్ గా ఓ ప్రాజెక్ట్ ను ప్రకటించారు అనుకుంటే.. అది కూడా అటకెక్కింది. ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మోక్షజ్ఞ డెబ్యూను ప్లాన్ చేశాడు బాలయ్య.. కానీ ఏం జరిగిందో ఏంటో.. సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యే టైమ్ కు.. కొన్ని కారణాల వల్ల అది ఆగిపోయింది. ఈ సినిమాను బాలయ్య కూతురు తేజస్వీ నిర్మించాలని అనుకున్నారు. మోక్షజ్ఞ అరంగేట్రంపై గత కొన్ని సంవత్సరాలుగా రకరకాల ఊహాగానాలు నడుస్తూనే ఉన్నాయి. ప్రశాంత్ వర్మ సినిమా రాబోతోంది అని తెలిసిన తరువాత మోక్షజ్ఞలో చాలా మార్పులు కనిపించాయి. గతంలో చాలా బొద్దుగా.. ఫ్యాటీగా కనిపించిన కుర్ర హీరో.. ఈసినిమా కోసం స్లిమ్ గా మేకోవర్ అయ్యాడు.. చాలా హ్యాండ్సమ్ గా తాయారయ్యాడు. ఈ లుక్ చూసి... బాలయ్య అభిమానులు దిల్ ఖుష్ అయ్యారు. మోక్షజ్ఞను వెండితెరపై ఎలా చూడాలనుకున్నారో... అలాంటి లుక్ లో అతను కనిపించేసరికి అభిమానులు పండగ చేసుకున్నారు. కానీ ఆతరువాత సినిమా పై ఎటువంటి అప్ డేట్ రాకపోవడంతో.. మళ్లీ నిరాశలోకి వెళ్లిపోయారు. తాజా సమాచారం ప్రకారం, మోక్షజ్ఞ సినీ ఎంట్రీకి సంబంధించి బాలకృష్ణ కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఇక ఆలస్యం చేయకుండా, సరైన సమయంలో సరైన లాంచ్ ఇవ్వాలన్న బాలయ్య అనుకుంటున్నారట. ఈ క్రమంలోనే మోక్షజ్ఞ ఫస్ట్ సినిమా బాధ్యతలను దర్శకుడు క్రిష్ జాగర్లమూడి చేతిలో పెట్టినట్టు ప్రచారం జరుగుతోంది. చారిత్రక నేపథ్యం ఉన్న కథతో ఎమోషన్స్, యాక్షన్ మేళవింపుతో.. మోక్షజ్ఞ సినిమాను తెరకెక్కించే పనిలో ఉన్నాడట క్రిష్. అయితే ఈ విషయంలో ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే కమర్షియల్ సినిమాలు కాకుండా.. కంటెంట్ బేస్డ్ మూవీస్ చేసే క్రిష్.. మోక్షజ్ఞ ను నందమూరి అభిమానులు మెచ్చేలా చూపించగలడా అన్న అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అసలు ఈ విషయంలో నిజం ఎంతో తెలియాల్సిఉంది. ఇటీవల మోక్షజ్ఞకు సంబంధించిన లుక్స్ సోషల్ మీడియాలో వైరల్ కావడం కూడా ఈ వార్తలకు మరింత బలం చేకూరుస్తోంది. గతంలో కాస్త బరువుగా కనిపించిన మోక్షజ్ఞ, ఇప్పుడు పూర్తిగా ఫిట్ అండ్ స్టైలిష్ లుక్?లో దర్శనమిస్తున్నారు. ఈ మార్పు చూసిన అభిమానులు ఆయన అరంగేట్రం సాధారణంగా ఉండదని భావిస్తున్నారు. స్టార్ కిడ్ అయినప్పటికీ, కంటెంట్?కు ప్రాధాన్యం ఇచ్చే దర్శకుడితో తొలి సినిమా చేయాలని మోక్షజ్ఞ అనుకుంటున్నాడట. ఈ ఏడాది ఆరంభంలోనే క్రిష్--మోక్షజ్ఞ సినిమా సెట్స్?పైకి వెళ్లేలా ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలుస్తోంది. ఈ సినిమాను 2026 ఏడాది చివరి నాటికి ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ భావిస్తున్నారట. మరి ఇందులో ఎంత వరకూ నిజం అవుతుందో చూడాలి.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G.
Owned by Makam Gangadhar and Printed at Ratna Graphics, H.No. 2-3-703/7, Thirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500 013T.G.
H.No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.G. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. TGTEL/2025/A0121.